# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 42 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 08 - ఫిబ్రవరి- 2025


## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు.. సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

- సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం
- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు

హైదరాబాద్: గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి,

## కేబినెట్ పై కాదు కార్యవర్గంపై కసరత్తు

రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు

కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం

కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు.

కేబినెట్ పై కాదు కార్యవర్గంపై కసరత్తు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా

వివరాలు 2లో..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 07: పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరుపుతోన్నారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరుపుతోన్నారు. ఆ క్రమంలో ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్?లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని

## రేవంత్ కేబినెట్ లోకి ఆ అయిదుగురు

కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్

నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు.

పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ

ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం కొనసాగుతోంది. ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్ధమైంది. మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్ లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ చేసారు. దీంతో, హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. 'తండేల్'ను నిలబెట్టింది నాగ చైతన్య కాదు అతనే.. లేదంటే సినిమా గల్లంతే.. ! ప్రతిపాదనలు సిద్ధం పార్టీ ముఖ్య నేతలు చర్చించి.. తమకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరినట్లు పార్టీ నేతలు చెబు తున్నారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం

## మద్యం కుంభకోణం వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి, ఫిబ్రవరి 7: వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దూకుడు పెంచింది. రెండు రోజుల క్రితం విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. ఇందులో తాజాగా ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా బృందంలో సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఢిల్లీలో హైడ్రామా... కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు

రేపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఫలితాలకు ముందే తమ అభ్యర్థులను కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కేజ్రీ

బీజేపీపై సంచలన ఆరోపణలు చేసిన మాజీ సీఎం

ఏసీబీ విచారణకు ఆదేశించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్

## చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు

కశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు విజయం

పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం

జమ్ము కశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు భారీ విజయం చేకూరింది. సరిహద్దులో చొరబాట్లకు పాల్పడుతున్న ఏడుగురు పాకిస్థాన్ జాతీయులను భారత సైన్యం మట్టుబెట్టింది. వారిలో ఇద్దరు ముగ్గురు పాక్ సైనికులు ఉండొచ్చని సైన్యం భావిస్తోంది. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది.

## అదే నేను విశ్వసిస్తా... టీం స్పిరిట్‌తో పనిచేయండన్న సీఎం చంద్రబాబు

**ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన.**

- ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని
- గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు.
- సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.
- ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

అమరావతి, ఫిబ్రవరి 7: రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్..

- ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని
- ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు"
- డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన

న్యూఢిల్లీ: ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు.

## మీ పని బాగుంది.. అధికారులను ప్రశంసలతో ముంచెత్తిన పవన్ కల్యాణ్

ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు

విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్

చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు

అమరావతి: ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు. అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## తల్లికి వందనం, రైతులకు భరోసా అమలు

- సూపర్ సిక్స్ పథకాల అమలు పైన మంత్రివర్గ భేటీలో చర్చించారు.
- హామీ ఇచ్చిన విధంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ పథకాల అమలు పైన మంత్రివర్గ భేటీలో చర్చించారు. నాలుగు నెలల కాలంలో మూడు హామీల అమలుకు నిర్ణయించారు. అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ అమలు చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. కాగా, తాజాగా తల్లికి వందనం తో పాటుగా అన్నదాత సుఖీభవ పథకాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేయాలని

## జగన్‌కి ఊహించని షాక్.. ఆ ఐదుగురు జంప్ !

అసెంబ్లీకి వెళ్లి అధ్యక్ష అనలేని పరిస్థితి వీరిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నట్లు

అదీకాక వై నాట్175 ? అంటూ అధికారంలో ఉండగా వైసీపీ అధినేత వైఎస్ జగన్..

2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే దక్కించుకొంది.

ఏదీ ఏమైనా ఈ శివరాత్రి నాటికి వీరంత తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారనే చర్చ సైతం ఊపందుకొంది.

వైఎస్ జగన్ కు మరో భారీ షాక్ తగలనుందనే ఓ చర్చ అయితే పోలిటికల్ సర్కిల్?లో వైరల్?గా మారింది. ఆయన పార్టీకి చెందిన ఎమ్మెల్యేల్లో.. ఐదుగురు పార్టీ వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా రిజర్వుడ్ స్థానాల నుంచి గెలిచిన వారిని సమాచారం. ఎమ్మెల్యేగా గెలిచినా.. అసెంబ్లీకి వెళ్లి అధ్యక్ష అనలేని పరిస్థితి వీరిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీకి రాజీనామా చేసి.. అసెంబ్లీకి వెళ్లాలని వారు ఓ నిర్ణయానికి వచ్చారు. అయితే 2014, 2019 ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేలు పార్టీలు మారడం.. ఈ సందర్భంగా చోటు చేసుకున్న

## సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు: కేటీఆర్ ఆగ్రహం..

- "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?.
- ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ
- మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్..
- నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం,

**ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్**

వివరాలు 2లో..

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరిగా అందడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి

## మద్యం కుంభకోణం వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.స్వామినాథన్, ఎ.జనార్ధన్ రావు, ఇన్స్పెక్టర్లు వైకుంఠరావు, దుర్గా ప్రసాద్, రమేష్, శేషయ్య, శ్రీనుబాబు, రమణలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది ప్రభుత్వం. వీరందరినీ వెంటనే రిలీవ్ చేసి విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. మద్యం కుంభకోణంపై నియమించిన సిట్ బృందం సీఐడీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని.. ప్రతీ 15 రోజులకు ఒకసారి నివేదికను రూపొందించి సీఐడీ చీఫ్ ద్వారా ప్రభుత్వానికి అందించాలని గతంలోనే ఆదేశించింది. ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం సిట్‌కు ఉంటుందంటూ వారికి పోలీస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసి.. అధికారాలను కట్టబెట్టింది కూటమి ప్రభుత్వం. తాజాగా మద్యం కుంభకోణంపై విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అవసరం అవుతారని ప్రభుత్వం భావించింది. దీంతో ఎక్సైజ్ అధికారుల సహకారం తీసుకునేందుకు ఆ డిపార్ట్‌మెంట్‌లో కొంతమంది అధికారులను సిట్ బృందంలో నియమించాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ప్రభుత్వానికి వినతి చేశారు.

### మహాకుంభమేళాకు వెళ్తూ రైల్లో అమ్మాయిల పిచ్చి వేషాలు.. చివరికి..

సపోర్టింగ్ స్టాఫ్‌లాగా వీరందరినీ నియమిస్తూ ప్రభుత్వం ఆర్డర్స్ పాస్ చేసింది. సిట్ బృందంలో ఇప్పటికే రాజశేఖర్ బాబుతో పాటు ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలను నియమించారు. ఇప్పుడు తాజా వీరికి సహకరించేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్లను, ఇన్స్పెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం అంతా కూడా మద్యంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందానికి సహకరించాలని తెలిపారు. అలాగే సిట్ బృందం అడిగిన వివరాలను సంబంధిత శాఖలు వెంటనే ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## ఢిల్లీలో హైడ్రామా... కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ పీఠం ఎవరిదో రేపటితో తేలనుండగా... నేడు హైడ్రామా నెలకొంది. ఫలితాలకు ముందే ఆప్ అభ్యర్థులను కొనేందుకు బీజేపీ యత్నిస్తోందని కేజ్రీవాల్ ఆరోపించడం... కేజ్రీ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా స్పందించి ఏసీబీ విచారణకు ఆదేశించడం హస్తిన రాజకీయాల్లో కాకపుట్టించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. అయితే, ఏసీబీ అధికారుల బృందాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు అడ్డుకున్నారు. దాంతో అక్కడ ఇరు వర్గాల మధ్య వాగ్యుద్ధం జరిగింది. ఇవాళ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలతో ఢిల్లీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేగింది. ఈ క్రమంలో ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 70 మంది ఆప్ అభ్యర్థులు, పార్టీ నేతలు కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత కాసేపటికి ఏసీబీ అధికారులు రావడంతో, కేజ్రీ నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు.. సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

మొదటి పేజి తరువాయి

విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు. వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## రేవంత్ కేబినెట్ లోకి ఆ అయిదుగురు

ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక – ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. కీలక మంత్రాంగం ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెం ట్స్ నియామకంలో మైనార్టీ– ఎస్సీ– ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ – కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

## చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు

ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్ము కశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

## తల్లికి వందనం, రైతులకు భరోసా అమలు

నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంత్రులకు విధి విధానాల ఖరారు బాధ్యతలను అప్పగించారు. జూన్ లో తల్లికి వందనం తాజాగా జరిగిన ఏపీ మంత్రివర్గ భేటీలో సంక్షేమ పథకాల అమలు పైన చర్చ జరిగింది. అందులో భాగంగా సంక్షేమ పథకాలు హామీ ఇచ్చిన విధంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. అమలు కార్యాచరణ ఖరారు చేసారు. ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కటిగా అమలుకు నిర్ణయించారు. జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం వేళ తల్లికి వందనం ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. విద్యా సంవత్సరం ప్రారంభం వేళ ఈ పథకం అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం కింద తల్లుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు జూన్ లో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. హిట్ కొట్టామనే ఆనందం నాగ చైతన్యకు ఒక్కరోజు కూడా మిగల్చలేదే..! మే లో అన్నదాత సుఖీభవ అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతీ రైతుకు ఏటా రూ 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నిధుల కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద ఇస్తున్న రూ 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ 14వేలు కలిపి రూ 20 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని తొలుత నిర్ణయించారు. నిధుల లభ్యత చూసుకొని మూడు విడతల్లో అమలు చేసే ఆలోచన పైనా చర్చ జరిగింది. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే ఈ పథకం కూడా అమలు చేయాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు. మే నెలలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు జమ కానున్నాయి. ఏప్రిల్ – మే నెలల్లో మత్స్యకార నిధులను విడుదల చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. కీలక నిర్ణయాలు రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై కేబినెట్‌లో చర్చ తరువాత కీలక నిర్ణయం తీసుకున్నారు గతంలో ఆర్డీవో స్థాయిలోనే అప్పీల్ చేసుకునే అధికారం ఉండేదని అధికారులు వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఆర్డీవోను పక్కన పెట్టి డీఆర్వో కు ఆ బాధ్యతలు అప్పగించారని వెల్లడించారు. దీని కారణంగా డీఆర్వోలపై పనిఒత్తిడితో రెవెన్యూ ఫైళ్లు భారీగా పేరుకుపోతున్నాయని అభిప్రాయం వ్యక్తం అయింది. దీంతో, గతంలో మాదిరి ఆర్డీవో కే అప్పీల్ చేసుకునే అధికారాన్ని కట్టబెట్టాలని నిర్ణయించారు. టీడీపీ హయాంలో 2014–19 మధ్య నీరు–చెట్టు పనులు చేసిన టీడీపీ సానుభూతిపరుల బిల్లులు చెల్లింపుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. 2019 నాటికి ఉన్న ఇళ్ల బకాయిలు కూడా క్లియర్ చేయాలని నిర్ణయించారు.

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్..

### తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు.

### రాతపూర్వకంగా స్పందిస్తాం.. రాహుల్ ఆరోపణలపై ఈసీ

"ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భర్త, టెక్నాలకీ–ట్రేడ్–డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.



# కేబినెట్ పై కాదు కార్యవర్గంపై కసరత్తు

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్టానం నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

శంషాబాద్ ఎయిర్?పోర్ట్ లో సెలబ్రటీస్ వెయిటింగ్

ఫిబ్రవరి 06వ తేదీ సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అందుకోసం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈ సభలు జరిగేలా ఆ పార్టీ నేతలు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళు ్నారు. కేబినెట్?పై కాదు కార్యవర్గంపై కసరత్తు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఇప్పటికే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో వారు వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ భేటీ మరి ముఖ్యంగా పీసీసీ కార్యవర్గంపై



జరుగుతున్నట్లు తెలుస్తోంది.

కేబినెట్ పై కాదు కార్యవర్గంపై కసరత్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 07: పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరుపుతోన్నారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరుపుతోన్నారు. ఆ క్రమంలో ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్?లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్టానం నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

### శంషాబాద్ ఎయిర్?పోర్ట్ లో సెలబ్రటీస్ వెయిటింగ్

ఫిబ్రవరి 06వ తేదీ సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అందుకోసం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈ సభలు జరిగేలా ఆ పార్టీ నేతలు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళు ్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు: కేటీఆర్ ఆగ్రహం..

మొదటి పేజి తరువాయి

ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు.

### అసలు విషయం ఇదే..

కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. మరోవైపు నిన్న(శుక్రవారం) పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు.

కేటీఆర్ ట్వీట్..

అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

## అదే నేను విశ్వసిస్తా... టీం స్పిరిట్‌తో పనిచేయండన్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు.

### ఎవరినీ తక్కువ చేయం...

"టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల

దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

### మంత్రులకు ర్యాంకులు...

కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శు భాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

## జగన్‌కి ఊహించని షాక్.. ఆ ఐదుగురు జంప్ !

మొదటి పేజి తరువాయి

## సీనియర్ జర్నలిస్ట్ టీడీ జయరామ్ రెడ్డికి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్

### ఈ నెల 9న హైదరాబాదులో ప్రధానం

INTERNATIONAL PEACE UNIVERSITY

Approved by Senate
Date: 27.01.2025

MEMORANDUM

To : Mr/Ms/ Mrs.THUMMALAMALA DESAI JAYARAMIREDDY
Proposed Doctorate: DOCTOR OF GENERALISM AND SOCIAL SERVICE
Ref : FEB / 2025/ Univ / Con /Confer
Letter Subject : Conferring Letter- Doctor of Honours
Date : 27.01.2025

Conferring Doctor of Honours

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of INTERNATIONAL PEACE UNIVERSITY after scrutinizing your profile and application, we have decided to felicitate you with HONOURARY DOCTORATE in the category of DOCTOR OF GENERALISM AND SOCIAL SERVICE on the occasion of University Convocation which will be held on February - 09th - 2025 at Hyderabad - South India.

Convocation program details will be informed shortly
wishing you All The best

With Regards.

SUPPORTED BY

నల్లమాడ, : అనంతపురం: సత్యసాయి జిల్లా నల్లమాడ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ టిడీ జయరామ్ రెడ్డికి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ (గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ గుర్తింపు పొందిన సంస్థ) జర్నలిజం సోషల్ సర్వీస్ రంగాల్లో గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసింది.విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా ఈ నెల 9న హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో జయరామ్ రెడ్డి అతిథులచే డాక్టర్ ఆఫ్ హానర్ అందుకోనున్నారు. పాత్రికేయునిగా మూడు దశాబ్దాలకు పైగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో అందించిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం దక్కింది. గత ఏడాది డిసెంబర్ 15న విజయవాడలో పద్మభూషణ్ గుర్రం జాషువా, హెూలీ మేరీ చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ హానరరీ డాక్టరేట్ పొందగా ఈ నెల 9న హైదరాబాదులో జరిగే ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో జయరామ్ రెడ్డి డాక్టర్ ఆఫ్ హానర్ అందుకోనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపి ని మర్యాద పూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ

కదిలించే వార్త, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపి ని మర్యాద పూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ.హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ని, మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు, నూతన డీజిపి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీకృష్ణ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

వేంపల్లి : వేంపల్లి మండలంలోని కుమ్మరాంపల్లెలోని గ్రామం వద్ద వెలసిన శ్రీ కృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని శ్రీ కృష్ణ మందిరం ఆలయ సేవకులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయాన్నే ఆలయ అర్చకులు కౌస్తుభ నేతృత్వంలో స్వామివారికి కుంభాభిషేకం,పంచామృతాభిషేకం, గణపతి పూజ,అర్చన తదితర పూజలు చేశారు.అనంతరం శ్రీ కృష్ణుని కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శాంతి హెూమం,మహా నైవేద్యం,మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో కాంతివంతంగా, చలువ పందిర్లతో సుందరీకరంగా అలంకరించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ రాజ్యసభ సభ్యుడు తులసి రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమాలన్ని భక్తుల సహకారంతో నిర్వహించబడ్డాయని ఆలయ నిర్వాహకులు కొప్పల తిరుమలేసు తెలిపారు.

## వేంపల్లె బస్టాండుకు చేరిన ఫర్నిచర్

వేంపల్లె : వేంపల్లెలో నిర్మించిన నూతన బస్టాండుకు సంబంధించి ఫర్నిచర్ సరఫరా చేసినట్లు పులివెందుల డిపో మేనేజర్ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం వేంపల్లె బస్టాండుకు చెందిన ఫర్నిచర్ ను డిఎం రామకృష్ణ సమక్షంలో సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే వేంపల్లెలోని నూతన బస్టాండ్ ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హైదరాబాదుకు సంబంధించిన బస్సు సర్వీస్ పై విలేకరులు అడుగగా హైదరాబాదుకు సంబంధించిన లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామని కానీ ప్రయాణికులు లేనందున బస్సు సర్వీసు రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే ఇడుపులపాయకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా సర్వీసును కొనసాగించాలని స్థానిక ప్రజలు, విద్యార్థులు కోరారు. ఈ విషయంపై పునరా ఆలోచన చేస్తామని చెప్పారు. నూతన బస్టాండు నిర్మాణం పూర్తయిందని ప్రారంభించేందుకు ఉన్నతాధికారుల చేతుల్లో ఉందని తెలిపారు. ఇంతవరకు సంబంధిత కాంట్రాక్టర్ మాకు అప్పజెప్పలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు. గమనిక – ఫోటో – వేంపల్లె బస్టాండు కోసం వచ్చిన పర్నిచర్ ను సిబ్బందితో కలిసి దింపుతున్న డిపో మేనేజర్ రామకృష్ణ

## రైతులకు 9 గంటలు నిరంతరంగా విద్యుత్ ఇవ్వాలి

వేంపల్లె : వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని రైతులకు హామీ ఇచ్చారని చెప్పారు. ఆ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ని 7 గంటలు మాత్రమే సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం దురదృష్టకరమని అన్నారు. ఉద్యోగ పంటనైనా అరటి ధరలు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా 7 గంటలకు కుదించడం శోచనీయం అన్నారు. విద్యుత్తు అధికారుల నిర్ణయం వలన రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని చెప్పారు. రైతుల నడ్డి విరిచేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని సాగులో ఉన్న అరటి పంటలను దృష్టిలో ఉంచుకుని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు కృషి చేయాలని కోరుకుంటున్నారు

## సీడప్ చైర్మన్ దీపక్ రెడ్డి తో టిడిపి నాయకులు మర్యాదపూర్వక కలయిక

పులివెందుల : విజయవాడ లో సీడప్ చైర్మన్ గున పాటి దీపక్ రెడ్డి ని వారి నివాసం లో గురువారం మర్యాద పూర్వకంగా పులివెందుల టీడీపీ ఇంచార్జి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి , మరియు వేంపల్లి మండల పరిశీలకులు అజ్జగుట్టు రఘునాథ్ రెడ్డి , పులివెందుల టీడీపీ సీనియర్ నాయకులు మద్దూరి వెంకట రామిరెడ్డి కలవడం జరిగింది. వాటిలో భాగంగా పులివెందుల టిడిపి నాయకులతో పులివెందుల నియోజకవర్గం సంబంధించి పలు విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనంత కరువు నేలకో కదలిక కామ్రేడ్ ఎస్.ఏ. రవూఫ్

### టి.డి. జయరామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, అవార్డు గ్రహీత, నల్లమాడ

శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి,: శ్రీ సత్య సాయి జిల్లా. పుట్టపర్తి :– ఆయన హృదయం ఎంత సున్నితమో ఆయన సిద్ధాంత నిబద్ధత అంత కంటే కఠినం. కమ్యూనిస్టు ఉద్యమంలో సర్వస్వం త్యాగం చేశారు. ఒక కమ్యూనిస్టుగా, త్యాగమయ జీవిగా ప్రజలు గుర్తుపెట్టుకొనే రీతిలో ఆయన జీవితం గడించింది. విప్లవం కోసం కలకన్నాడని చెబుతున్నాగానీ తెలియదు.

### 4-2-2025 తన 11వ వర్ధంతి సందర్భంగా

ఉమ్మడి అనంతపురం జిల్లా అరుణ పతాక నింగి కెగిసిన కమ్యూనిస్టు విప్లవ వీరుడు, విలువల జీవితానికి మారుపేరు కామ్రేడ్ యస్.ఏ. రవూఫ్. ఆడంబరాలకు దూరంగా పీడిత ప్రజల కష్టనష్టాలు పంచుకుంటూ వారి పక్షాన పోరాడిన యోధుడు కామ్రేడ్ ఎస్.ఏ. రవూఫ్ 1924 సంఎఎ, కదిరి మండలం, కుటాగుళ్ళ గ్రామంలో సాయబ్బీ, మదారా సాబ్ దంపతులకు జన్మించి, పాఠశాల విద్యను కదిరి ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. కర్ణాటక రాష్ట్రంలో న్యాయవాదిగా పట్టా పొంది, కదిరి కోర్టులో న్యాయవాదిగా చేరి ఆవృత్తిలో ఉండగానే విప్లవ మార్గంలో పయనించారు. వివిధ విప్లవ పార్టీలో కీకల వ్యక్తిగా పేరు గడించి, 1980 సంఎఎ కె.ఎన్. రామచంద్రన్ తో కలిసి సి.పి.ఎం. (ఎం.ఎల్.) రెడ్ ఫ్లాగ్ ప్రారంభించి ఆ ప్రాంతంలో అనేక పీడిత, బడుగు, బలహీన వర్గాలకు, విద్యార్థులకు దగ్గరైనారు. కదిరి ప్రాంతంతో పాటు జిల్లా అంతటా భూ సమస్యలు, భూస్వామ్య వ్యవస్థను రూపుమాపడానికి తనవంతు అవిరళ కృషిచేసారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టుల పుట్టినిలైన కుటాగుళ్ళ గ్రామంలోని చాలా మంది ఆయనను స్ఫూర్తిగా తీసుకొని శిష్యరికం చేసారు. గ్రామాలలో భూస్వాముల చేతుల్లో నలిగిపోతున్న పేదలకు అండగా వుండి 'మీకు అండగా నేనుంటాను' మీరు ధైర్యంగా జీవించవచ్చు అంటూ భరోసా ఇచ్చిన ఘనత మన ఎస్.ఏ. రవూఫ్ గారికే దక్కింది. ఎటువంటి హంగూ, ఆర్భాటం లేకుండా అతి సామాన్య జీవితం గడిపి ప్రజాపక్షమే నా లక్ష్యం అనే నినాదముతో పేదలకు ఎక్కడైనా అన్యాయం జరిగిందని తన చెవిలో పడగానే వెంటనే స్పందిస్తూ వారికి న్యాయం చేసేంత వరకు వెనుదిరిగని నాయకుడిగా ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రవూఫ్ అంటే జిల్లాలో అందరికి సుపరిచితులు. కుటాగుళ్ల గ్రామంలో కూడా చిన్నపాటి పూరి గుడిసెలో నివసిస్తూ నక్సలబరీ ఉద్యమములుఓ పాలుపంచుకున్నారు. ఒక కమ్యూనిస్టుగా త్యాగమయ జీవిగా ప్రజలు గుర్తుపెట్టుకొనేరీతిలో ఆయన జీవితం గడిచింది. అనంతపురంలో అధిక కాలం జైలు జీవితం గడిపిన వ్యక్తిగా కామ్రేడ్ రవూఫ్ గుర్తిండిపోయారు. తరిమెల నాగిరెడ్డి తరువాత ఎక్కువ కాలం జీవితం గడిపిన ఏకైక వ్యక్తి మన రవూఫ్ గారు. కదిరి సబ్ జైలు నుండి కలకత్తాలోని ఆలీపూర్ జైలు వరకు ఆయన జైలు జీవిత ప్రస్థానం సాగింది. అనేక కేసులలో ఆయనకు శిక్షలు పడ్డాయి. అయినా ఆయన ఏనాడు చలించలేదు. సొంత జిల్లా అయిన ఉమ్మడి అనంతపురం, కరువు జిల్లాగానే కొనసాగడంతో ఆయన హృదయం చలించిపోయింది. ఈ సందర్భంగా కదిరి తాలూకా నల్లచెరువులోని ఒక భూస్వామి ఇంటిపై ఆయుధాలతో జరిగిన దాడిలో ఆయన పాల్గొని వడ్డీ వ్యాపారి నుండి ప్రజలను రక్షించడం వల్ల ఈ ప్రాంతంలో ఆయన నక్సల్బరీ ఉ ద్యమ నేతగా మిగిలిపోయారు. ఆయనది చారుమజుందార్ మార్గం. సిపిఐ (ఎం.ఎల్.)తో విభేదించి సిపిఐ ఎం. ఎల్. రెడ్డ్ అనే పార్టీని స్థాపించారు. కమ్యూనిస్ట్ కార్యకర్తలు, కమ్యూనిస్ట్ పార్టీలు ఎలా ఉండాలి వంటి ప్రశ్నలకు రవూఫ్ జీవితు నుంచి సమాధానాలు లభిస్తాయి. తాము కమ్యూనిస్టులమని అనుకుంటే చాలదు, మరికొందరు మాది కమ్యూనిస్టు పార్టీ అని చెప్పుకుంటే సరిపోదు అది కమ్యూనిస్ట్ పార్టీ అని ప్రజల హృదయాలలో నిలిచిపోవాలి. ప్రజలు స్వతంత్రులుగా బతకాలి అంటూ నన్ను, నా బాగోగులు చూచుకోవడానికి నా మిత్రులు, నా ప్రజలు

# జిల్లా ఎస్పీ జగదీష్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

### సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు ప్రణాళికలు

### సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

### సృజనాత్మకతతో సమాజ హితానికి దోహదపడే రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపు

అనంతపురం : ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడే రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు. సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు భాగస్వామ్యులు కావాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సైబర్ నేరాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న రోడ్డు ప్రమాదాలు. జీవితాలు నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల అనర్థాలపై ప్రజల్లో చైతన్య తేవడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ మూడు అంశాలపై పోలీసు పరంగా అలుపెరగని కృషి చేస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన తీసుకొస్తే బాగుంటుందని సంకల్పించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని ప్రభావితం చేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా మారిందన్నారు. సామాజిక మాధ్యమం అరచేతిలో ప్రపంచం. సేవలు విశ్వవ్యాప్తం. వినియోగం ఓ ఆనందం. భావాల వ్యక్తీకరణకు దోహదం. మధురానుభూతుల సంగమం. ఇలా ఒక్కటా రెండా మానవ జీవితంలో సామాజిక మాధ్యమాలది కీలక పాత్ర. ప్రస్తుతం అంతా సోషల్ మీడియా యుగం. కొందరు తమ టాలెంట్‌తో సోషల్ మీడియాలో క్రేజ్ సంపాదించుకుంటున్నారు. కొత్త తరహా వీడియోలు, కంటెంట్‌తో ఫ్యాన్స్ సంపాదించుకుంటున్నారు. ఇలాంటి యూట్యూబర్స్ సామాజిక బాధ్యతగా భావించి సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలు చేయాలని కోరారు. ముఖ్యంగా.రోడ్డు ప్రమాదాల కట్టడి, ప్రమాదాలు జరిగినప్పుడు ఆ గోల్డెన్ హవర్ లో క్షతగాత్రులను సమీప ఆసుపత్రుల్లో చేర్పించి కాపాడటం, రోడ్డు సేఫ్టీ నిబంధనలపై ప్రజల్లో అవగాహన చేయడం గంజాయి, తదితర మత్తు పదార్థాల అనర్థాలు, వాటి జోలికెళితే జీవితాలు ఎలా నాశనం అవుతాయి తదితర కోణాలలో ప్రజల్నీ అప్రమత్తం చేసేలా రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలు తీయాలన్నారు. ప్రధానంగా యువతకు చేరేలా సోషల్ మీడియా ద్వారా సహకరించాలని ఎస్పీ కోరారు.

### అవగాహనతో నియంత్రణ :

### సైబర్ నేరాలపై :

గత రెండు మూడేళ్లుగా జిల్లాలో జరిగిన చోరీలు, సైబర్ క్రైం ను విశ్లేషిస్తే దొంగతనాలలో పోగొట్టుకున్న సొత్తు కంటే అనేక రెట్లు అధికంగా సైబర్ నేరాలలో ప్రజలు మోసపోయారన్నారు. అత్యాశ, అమాయకత్వంతో పాటు ప్రజల్లో అవగాహన లేకపోవడమే. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగుతాయి, వాటిని నిరోధించాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / టాస్క్ / స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్ పార్ట్ టైం జాబ్ / జాబ్ ఫ్రాడ్ ... లింక్ / మెసేజ్ ఫ్రాడ్... ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై వివరించారు. సైబర్ క్రైం జరిగిన వెంటనే 1930 కు సమాచారం అందించాలని సూచించారు.

### రోడ్డు సేఫ్టీ పై :

రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోగొట్టుకుని ఆ కుటుంబాలు ఎలా రోడ్డున పడుతాయో ఎస్పీ వివరించారు. జిల్లాలో ఇటీవల జరిగిన ఓ యాక్సిడెంట్ లో మృతుల కుటుంబానికి ప్రభుత్వం ఆదుకున్నప్పటికీ ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉండటం కుటుంబం చిన్నాభిన్నం జరిగింది. ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండాలంటే రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించేలా ప్రజల్లో అవగాహన తేవడమే.

### డ్రగ్స్ అనర్థాలపై :

డ్రగ్స్ నియంత్రణ కోసం పోలీసుశాఖ, ప్రభుత్వం చాలా చర్యలు చేపట్టాయి. గంజాయి మూలాలు పెకలించడానికి ఇటీవలే ఈగల్ యాప్ ఆవిష్కరించి అన్ని జిల్లాలలో ఈగల్ టీమ్స్ ఉన్నాయి. ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు ఉంటే ఈగల్ బృందానికి లేదా తనకు లేదా సమీప పోలీసు స్టేషన్లో సమాచారం చేరవేయాలని సూచించారు. సమాచారం చేర వేసిన వివరాలేవి నమోదు కావని తెలిపారు. ఇవన్నీ ఒకెత్తయితే ప్రజల్లో ముఖ్యంగా యువతలో డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తేవడానికి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కృషి చేయాలన్నారు. అనంతరం డిస్కవర్ అనంతపురం వారూ తయారు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ సెల్ సి.ఐ షేక్ జాకీర్, కోర్టు మానిటరింగ్ సెల్ సి.ఐ వెంకటేష్ నాయక్ మరియు 150 మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి

### కూటమి ప్రభుత్వం రైతులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం

### తొమ్మిది గంటలు నిరంతర విద్యుత్ ఇవ్వాలి

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి

పులివెందుల : రైతు వ్యవసాయానికి తొమ్మిది గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఇస్తామని బూటక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంపై వారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ గత ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని రైతులకు హామీనిచ్చారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఉచిత విద్యుత్ ని 7 గంటలు మాత్రమే సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం శోచనీయమన్నారు. ప్రస్తుతం అరటి టన్ను రూ. 25 వేల రూపాయలు పలుకుతోందని, ఇలాంటి సమయంలో విద్యుత్ సరఫరా ఏడు గంటలకు ప్రభుత్వం కుదిస్తే రైతుల పరిస్థితి ఎట్లా అన్నారు. అప్పుడే ఎండలు ముదిరాయని పోను పోను ఎండలు ఎక్కువ అవుతావని ఆయన అన్నారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, రైతు నడ్డి విరిచేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాలోని సాగులో ఉన్న అరటి, చిని పంటలను దృష్టిలో ఉంచుకుని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రిచంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

పులివెందుల : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘమాసం గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు . అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత అవసరం

ధర్మవరం : రోడ్డు పై వాహనాల్లో వెళ్ళేటప్పుడు వాహనంపై నియంత్రణ,రోడ్డుకు ఇరువైపులా అప్రమత్తతతో ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నివారించేందుకు ఆస్కారం ఉంటుంది అని టూ టౌన్ సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ రెడ్డప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ లైసెన్స్ను దరఖాస్తు చేసుకోవాలన్నారు.లైసెన్స్ లేనిదే రోడ్డు పై వాహనాలు నడపకూడదని,అలా వెళితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినపుడు నేడు ఫోటోలు వీడియోలు తీసుకుంటూ ఉంటున్నారే తప్ప వారిని కాపాడే ప్రయత్నం ఎవరూ చేయటం లేదని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటన్ పేరిట అవార్డులను తీసుకొచ్చిందని, ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్రం ద్వారా రూ. 5000 రివార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్, శ్రీనివాసులు,శిరీష, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం

పులివెందుల : మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్సు జువాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ. డి డాక్టర్.యు.శ్రీనిత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడడానికి, అనారోగ్యాన్ని,చిన్న గాయాలను,సాధారణ శరీర రుగ్మతలను నిపుణుల వైద్యము అందే వరకు తాత్కాలికంగా చేసే వైద్య విధానమని తెలియజేశారు. డాక్టర్.సి.బాలనారాయణ మాట్లాడుతూ ప్రథమ చికిత్స వలన ప్రాణాలు కాపాడి రోగికి ధైర్యం అందించాలని, ప్రథమ చికిత్స విధానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియచేశారు. కోర్స్ కన్వీనర్ డాక్టర్.యు.శ్రీనిత మాట్లాడుతూ ప్రాణాన్ని నిలపడం, కట్టుకట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడడం కష్టముగా ఉన్నప్పుడు కృత్రిమ శ్వాస ఇవ్వడం, ఉన్న గాయాన్ని ఎక్కువ కాకుండా చూడడం,బాధనుండి బయటపడడానికి సహాయము చేయడం మరియు ప్రథమ చికిత్స అవసరం ఉన్న పరిస్థితులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సమయంలో,వ్యక్తి మంటలలో చిక్కుకున్నప్పుడు, పాము కాటుకు గురైనప్పుడు, రక్తం ఎక్కువ పోతున్న సమయంలో, వ్యక్తి ఉరి వేసుకొనే ప్రయత్నంలో ఆయాస పడుతున్నప్పుడ

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఇసుక రీచ్ ను పెట్టండి

## ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు

వేంపల్లె : వేంపల్లె ప్రజలకు, రైతులకు త్రాగునీరు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య సమక్షంలో ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఇసుక రీచ్ పై పర్యావరణ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే త్రాగునీటి, సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయాని పలువురు పేర్కొన్నారు. ఇసుక రీచ్ ను ఏర్పాటు చేస్తే పాపాఘ్ని నదిలో దూరంగా ఏర్పాటు చేయాలని కోరారు. పాపాఘ్ని నదిలోని కప్పల మడుగు సమీపంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే పాపాఘ్ని నదిలో ఇసుకను భారీగా తరలించడం జరిగిందని వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు పేర్కొన్నారు. ఇసుకను ఎక్కువగా తరలించడం ద్వారా పాపాఘ్ని నదిలో భూగర్భ జలాలు తగ్గి పోవడం జరిగిందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలను తెలుసు కొనేందుకు ప్రజాభిప్రాయ సేకరణ పెట్టినట్లు ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. ప్రజల అభిష్టం మేరకు ఇసుక రీచ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు, రైతులకు త్రాగునీరు, సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కొంటామని తెలిపారు. 17.013 హెక్టార్లలో ఇసుక తవ్వకాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, వార్డు సభ్యులు గాలి హరి ప్రసాద్, ముత్యాల ఆంజనేయులు, భూగర్భ శాఖ అధికారులు, ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

# విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

అనంతపురం : వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మాట్లాడిన మంత్రి సవిత బీసీ బిడ్డలు అత్యున్నత కొలువులు సాధించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యం మని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించాలని, ఇప్పటికే తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారించామని, ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు ఫోన్ చేసి చెప్పొచ్చు అని తెలిపిన మంత్రి సవిత.

## అన్నదాన కార్యక్రమం దైవ సేవతో

# సమానం యువర్స్ ఫౌండేషన్ సంస్థ

ధర్మవరం : అన్నదాన సేవా కార్యక్రమం దైవ సేవతో సమానమని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, మాజీ అధ్యక్షులు వై కే. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, సహకార దర్శి గర్రె రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి పుల్లయ్య గత రెండు సంవత్సరాలుగా ప్రతి మొదటి గురువారం ఈ అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, భౌతిక సేవలు అందించడం ఎంతో సంతోషదాయకని తెలిపారు. వీరు ఎంతోమందికి ఆదర్శంగా నిలవడం జరిగిందని తెలిపారు. తదుపరి వారికి యువర్స్ ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఆసక్తి గల దాతలు యువర్స్ ఫౌండేషన్ కమిటీని సంప్రదించవచ్చునని తెలిపారు.

# పులివెందుల అభివృద్ధికి కృషి చెయ్యండి

## జల వనరుల శాఖ మంత్రి- హోం మంత్రులు కలిసిన టిడిపి నాయకులు



పులివెందుల : పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అభివృద్ధికి సహకరించాలని జల వనరుల శాఖ మంత్రి హోం శాఖ మంత్రులను పులివెందుల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా అమరావతి వెలగపూడి సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని హోంమంత్రి వంగలపూడి అనిత ని కలిసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి ,తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వెంపల్లె మండల టీడీపీ పరిశీలికుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి వెంపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు ముని రెడ్డిలి మంత్రులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని పులివెందులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులును కోరడమైనది.పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతామని పులివెందుల ఎమ్మెల్యే పట్టించుకోకపోయిన కూడా మేము పులివెందులను అన్ని విధాలా అండగా ఉంటామని హామీ హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోండి..

# మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం : ధర్మవరం పట్టణ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వం వారు ప్రకటించిన సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ల ద్వారా ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్న వారు తమ అప్లికేషన్లను ఒక సెట్టు జిరాక్స్ పత్రాలను ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5:00 లోపు మునిసిపల్ కార్యాలయంలో గల హెచ్ -1 క్లర్కు కు అందించాలని తెలిపారు.

# కూడేరుకు రెగ్యులర్ తహసీల్దార్ ను నియమించండి

## సిపిఎం నేతల డిమాండ్

కూడేరు : కూడేరు మండలానికి రెగ్యులర్ తహసీల్దారు ను నియమించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. గురువారం కూడేరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణమూర్తి మాట్లాడారు. ఉరవకొండ తహసీల్దార్ మహబూబ్ భాషా కు మండల ఇన్చార్జ్ తహసీల్దారుగా బాధ్యతలు అప్పగించారన్నారు ఆయన తహసిల్దార్ కార్యాలయానికి ఎప్పుడు వస్తారో తెలియక రైతులు ,ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని నెలలుగా రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తహసీల్దార్ సంతకాల కోసం ప్రజలు పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి మండలానికి రెగ్యులర్ తహసీల్దారు ను నియమించాలని వారు కోరారు .కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు కరీం భాషా ,వెంకటేష్, రాధాకృష్ణ ,మల్లికార్జున, వీరప్ప , సూరి తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపాలనలో దళిత మహిళ ఉపాధ్యాయురాలకు తీవ్ర కుల వివక్షత ఇది ఎంత కాలం?

## జీవి ఉజ్వల్ జర్వేషన్ పరిరక్షణ సమితి

## రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు

అనంతపురం : 75 సంవత్సరాల భారత రాజ్యాంగం లో ఒక దళిత మహిళల వి.మహేశ్వరి అనే ఉపాధ్యాయురాలికి అనంతపూర్ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తీవ్ర వివక్షత చూపుతూ గత ఆరు నెలలుగా వారి కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేస్తున్న జిల్లాలో చిన్న చూపు చూస్తున్న అధికారులు చర్యలపై తీవ్రంగా ఖండిస్తున్నాం గత ఆరు నెలలుగా ఒక దళిత ఉపాధ్యాయురాలు కుటుంబాన్ని మానసికంగా హింసిస్తూ ,కుంటి సాకులు చెబుతూ పోస్టింగ్ ఇవ్వకపోవడం ఎంత మాత్రం సమంజసం. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి గా అనంతపురం జిల్లాకు వచ్చిన తర్వాత ఈ రెండు నెలల కాలంలో మీ కుల పిచ్చితో ఏపీవో నాగరాజుపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ, అనర్హుడు అయినప్పటికీ ఏ ఎస్ ఓ గా నియామకం మీరు చేయలేదా ఇది రూల్స్ కి విరుద్ధమని తప్పుడు నిర్ణయమని సమాజం వ్యతిరేకించడంతో సాయంకాలానికే మీరు ఆ ఆర్డర్ను రద్దు చేయలేదా ఈ విషయంలో ఆర్డర్ ఇవ్వడంలోనూ మరియు రద్దు చేయడంలోనూ కలెక్టర్ పర్మిషన్ తీసుకున్నారా తీసుకోలేదంటే మీరు కుల పిచ్చి చూపించినట్లే ప్రజాస్వామ్యంలో ఒక అధికారికి ఇది తగదు అంతేకాకుండా తన కులం అనే భావనతో కోర్టులో పెండింగ్ ఉన్నటువంటి మరియు నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఉదిర్పికొండ పాఠశాలను ఇలాంటి అక్రమార్కుడికి కేటాయించడం నిబంధనలకు విరుద్ధం కాదా కలెక్టర్ పర్మిషన్ తీసుకున్నారా ఇది పద్ధతి కాదు గతంలో ఏపీఓగా పనిచేసే అనేక ఆరోపణలతో వెనక్కి పంపబడిన మంజునాథను ఇతర జిల్లా అయినా సత్యసాయి జిల్లా నుండి నిబంధనలకు వ్యతిరేకంగా మీరు ఏపీఓగా నియామకం చేయడంలో జిల్లా కలెక్టర్ పర్మిషన్ తీసుకున్నారా ఇది రూల్స్ కి విరుద్ధం కాదా ఇక్కడ దళితులకు ఒక న్యాయం అగ్రకులాలకు ఇంకొక న్యాయం ఇది ఎంత కాలం ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం డీసీఈబీ సెక్రెటరీగా జిల్లాలో సీనియర్ మోస్ట్ ప్రధానోపాధ్యాయుడికి నియామకం కల్పించాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎంతో మంది సీనియర్లు ఉన్నప్పటికీ జూనియర్ మోస్ట్ హెడ్మాస్టర్ అయిన గంధం శ్రీనివాసులను కేవలం అధికార పార్టీకి చెందిన సామాజిక వర్గం కాబట్టే నియమించడం జరిగింది ఇక్కడ కలెక్టర్ అనుమతి తీసుకోకుండా ఇవ్వడం ఒక దళిత మహిళకు కలెక్టర్ గారి మీద కోసేసి తొక్కి పెట్టడం సమంజసం కాదు ఇటీవల రీప్యాట్రేషన్ అయిన ఇద్దరు ఫిజికల్ సైన్స్ టీచర్లకు పోస్టింగ్ కేటాయించడంలో వారికి అనుకూలమైన పాఠశాలలను మీరు కేటాయించలేదా ఇది రూల్స్ కి విరుద్ధం కాదా దీనికి కలెక్టర్ పర్మిషన్ తీసుకున్నారా గత డీఈవో వరలక్ష్మి గారు కూడా సమగ్ర శిక్ష నుంచి రిలీవ్ అయిన టీచర్లకు వారికి కావలసిన, అనుకూలమైన, వారు కోరిన పాఠశాలలను నిబంధనలకు విరుద్ధంగా కేటాయించడం జరిగినది. పై వారందరూ అగ్రవర్ణాలకు చెందిన వారు కావడం వల్ల వారికి ఒక న్యాయం మరియు దళిత మహిళ అయినా వి .మహేశ్వరి పట్ల కుల వివక్షత చూపిస్తూ కలెక్టర్ కమిషనర్ ఒప్పుకోలేదని కుంటి సాకులు చెప్పుతూ దళిత మహిళ ఉపాధ్యాయురాలు కుటుంబాన్ని గత ఆరు నెలలుగా మానసిక వేదనకు గురి చేయడం ఎంతవరకు సమంజసం కావున తక్షణం వి.మహేశ్వరి అనే ఉపాధ్యాయురాలికి వారి భర్త పనిచేస్తూ ఉన్నటువంటి ప్రాంతానికి దగ్గరలో స్పౌజ్ పరిగణిస్తూ గుత్తి గర్ల్స్ హైస్కూల్ ని కేటాయించాలని కోరుతున్నాము లేకపోతే రిజర్వేషన్ పరిరక్షణ సమితి మరియు

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ

## 2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు

## అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత

విజయవాడ : ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

### 12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్వివి, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల విగ్రహ మహోత్సవం - 8న బండలాగుడు పోటీలు

వల్లూరు : మండల పరిధిలోని బాలుగారిపల్లి గ్రామంలో ఈనెల 8వ తేదీ శనివారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, ఇందిరెడ్డి రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, గ్రామంలోని శ్రీ సీతారాముల విగ్రహ మహోత్సవ సందర్భంగా బాలుగారిపల్లి గ్రామంలో న్యూ కేటగిరి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ. 50116, రెండవ బహుమతి రూ.40116, మూడవ బహుమతి రూ. 30116, నాలుగవ బహుమతి రూ. 20116, ఐదవ బహుమతి రూ. 15116,0 ఆరవ బహుమతి రూ. 10116, ఏడవ బహుమతి రూ. 5116 నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 84466085273, 7639778726, 6302584234 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించిన సంబోధిని టీం

లింగాల : లింగాల మండలం అక్కులాగారిపల్లి లో సంబోధిని టీం వెరిఫికేషన్ లో భాగంగా సంబోధిని ఢిల్లీ టీం రావడం జరిగింది ఆ గ్రామం లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను వెరిఫై చేయడం జరిగింది. అరటి ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం విజిట్ చేయడం జరిగింది. దశపర్ని ద్రావణం , ఉమ్మెత్తద్రావణం, నీమాస్త్రం, చాప బెల్లము ద్రావణం , టమోటో బయో ఏంజైమ్, బనానా బయో ఎంజామ్ , లెమన్ బయో ఎంజామ్ ప్రతి ఒక్కటి కూడా 3 లీటర్ల చొప్పున ఢిల్లీ టీం వారికి ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం రైతులు ఫీల్డ్ చూసి డీపీము మరియు స్పీము కు ఈ సక్సెస్ స్టోరీస్ మేము పంపుతామని చాలా బాగా సంతోషంగా వ్యక్తం చేయయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఢిల్లీసంభోదిని టీం హెడ్ సాయి కుమార్, ప్రణీత్, మోహన్ రామ్ వర్మ ,పీల్డ్ వెరిఫికేషన్ టీం బి. పద్మని,రాము, రాణి,యాష్ సంతోజిని..ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఎంటీ భాస్కర్ రెడ్డి, పిర్పి జయ నాయక్,ఇసీఫ్స్ , యశోద, రమణ, రవి, బదుల్లబి, గంగభవాని, శోభ రాణి, సాహితీ, న్ పి మ్,స్, ఉదయ్ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

## ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

నల్లబెల్లి : నల్లబెల్లి మండలం లో పారిశుద్ధ పనులు అస్తవ్యస్తం మండలంలో ని గ్రామాలలో ఎక్కడ చూసినా రోడ్ల వెంబడి మురుగునీరు చెత్త చెదారం ఉంటున్నాయి దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు అయినా పట్టించుకోని పంచాయతీ అధికారులు కనీసం మురుగునీరు చెత్తాచెదారం ఉన్న దగ్గర బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూన్నారు. గ్రామాల్లో మల్టీపర్పస్ గ్రామపంచాయతీకి ఐదు నుండి ఆరుగురు ఉన్న అందులో పని చేసేది ముగ్గురు మాత్రమే మిగిలిన వారు ఏం చేస్తున్నారు పంచాయతీ కార్యదర్శులకు తప్ప ఎవరికి ఏం తెలియదు ఈ ముగ్గురు కార్మికులు ఒక గ్రామాన్ని పారిశుద్ధం వెంట వెంటనే చేయడం ఎలా సాధ్యమవుతుంది మల్టీపర్పస్ వర్కర్స్ అన్నప్పుడు అందరు పనిచేయాల్సి ఉండగా కొందరికి మినహాయింపు ఎందుకు ఉంటుందో పంచాయతీ అధికారులు తేల్చి చెప్పాల్సింది. ఆ మల్టీపర్పస్ వర్కర్స్ సర్పంచ్ కంటే ఎక్కువగా వ్యవహరించడం ఏంటి అని స్థానికులు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధాన్ని పరిగెత్తించాలని స్థానికులు మండల ప్రజలు కోరుతున్నారు

# బొగ్గుదాటికి బగ్గుకుంటున్న ప్రకృతి...

## ముడుపుల మంతనంతో అధికారుల కళ్ళకు మసి...

## అనుమతులు లేకున్నా విచ్చలవిడిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు..

గార్లదిన్నె : పచ్చని చెట్లు ప్రకృతికి మెట్లు అన్న సామెతకు ఉరివేసే విధంగా కొందరి వ్యక్తుల అత్యాశ తయారవుతుందని అనడానికి సింగనమల నియోజకవర్గంలో అడ్డగోలుగా రోడ్ల పక్కన పుట్టగొడుగుల వెలుస్తున్నటువంటి బొగ్గుల బట్టిలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలో సలకం చెరువు,రాచేపల్లి,నరసాపురం, గుమ్మేపల్లి, ఇల్లూరు, కల్లుమడి, మర్తాడు మరియు అనేక గ్రామాలలో విచ్చలవిడిగా బొగ్గుల పట్టిలు నిర్వహిస్తూ ప్రకృతి పై పగ పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారు కొందరు స్వార్థపరులు. అధికంగా బొగ్గు ఉత్పత్తికి వినిపించేందుకు అనుమతి లేని చెట్లను వేప, చింత, నీలగిరి,తుమ్మ,శ్రీగంధం,కానుగ, మర్రి,రావి,గన్నేరు లాంటి అనేక రకాల చెట్లను విచ్చల విడిగా నిర్దక్షణ్యంగా నరుకుతూ వాటిని బొగ్గు ఉత్పత్తి కోసం వినియోగించేందుకు ట్రాక్టర్లు, లారిల ద్వారా ప్రతిరోజు కల్లూరు గ్రామంలోని తరిమెల రోడ్డు కూడలి వద్ద గంటల తరబడి పబ్లిక్ గానే నిలిపి మరి తరలిస్తున్న అధికారులు మాత్రం కన్నెత్తైన చూడని వైనం ముడుపుల మంతనాలు జరుగుతున్నాయన్న అనుమానాలకు తావిస్తోంది అంటూ గ్రామస్థుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా బద్వేల్ కి చెందిన వ్యక్తి గా పిలువబడే ఓ వ్యక్తి ఇల్లూరు గ్రామ సరిహద్దులలో గ్రామానికి అతి చేరువలో ఎటువంటి అనుమతులు లేకుండా బొగ్గుల బట్టిలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసుకుంటూ అడ్డొచ్చిన గ్రామస్తులను నేను పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన వ్యక్తిని నన్ను ఎవరు ఆపకూడదు అని అంటూ గ్రామస్తులను అనేక రకాల దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేసినట్టు కూడా కొందరు ఇల్లూరు గ్రామ వాసులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా సింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామంలో ఎకరాల మేర అతిపెద్ద బట్టిలు కొందరు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా గార్లదిన్నె, సింగనమల మండలాలలో అనేకచోట్ల ఇలాంటి ఘటనలు కోకోల్లలుగా రోడ్ల పక్కనే దర్శనమిస్తున్న నియంత్రించవలసిన అధికారుల పర్యవేక్షణ మాత్రం కరువైపోయింది. ఇప్పటికే కరువు జిల్లాగా పేరుగాంచిన అనంతపురం జిల్లా ఇలాంటి ఘటనల వల్ల చెట్లు ఎక్కువగా నరకడంతో మరింత కరువు జిల్లాగా మారే అవకాశం లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకొని పర్యావరణ సంరక్షణకు దోహదపడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కార్యక్రమాలు

కదిరి పట్టణం, : ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము - 515591, శ్రీసత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 - 221066, 221366 మధ్వనవమి ఉత్సవము 06.02.2025 06.02.2025 వతేది గురువారం మాఘ మాసము మద్వనవమి సందర్భముగా శ్రీస్వామి వారు పుష్పాలంకరణతో హనుమంత వాహనము పై సాయంత్రం 6.00 గంటల నుండి తిరుమాడ విధులలో విహరిస్తు భక్తులకు దర్శనము ఇచ్చెదరు. శ్రీవారి బ్రహ్మోత్సవములు సరిగ్గా నెల రోజుల తరువాత ప్రారంభమగునని తెలపటం ఉత్సవము ప్రాముఖ్యత, ఉత్సవ యొక్క అనవాయితీ.. కావున యావన్మంది భక్తులు శ్రీస్వామి వారి ఉత్సవములో పాల్గోని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి గారు తెలపడమైనది.

## విజయవాడ : విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

పెనుకొండ : వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మాట్లాడిన మంత్రి సవిత బీసీ బిడ్డలు అత్యున్నత కొలువులు సాధించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యం మని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించాలని, ఇప్పటికే తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారించామని, ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు ఫోన్ చేసి చెప్పొచ్చు అని తెలిపిన మంత్రి సవిత.

## కందుకూరు ని సందర్శించిన జేసీ /వీసీ అహుడా

అనంతపురము : కందుకూరు మిడిల్ ఇన్కమ్ గ్రూప్ వారి కోసం ప్రభుత్వం వారిచే వేయబడిన ఎన్టీఆర్ మిడిల్ ఇన్కమ్ గ్రూప్ లే అవుట్ ను జేసీ /వీసీ అహుడా మరియు వారి సిబ్బంది తో కలసి సందరిసించి లే అవుట్ లో వేయబోయే మౌలిక వసతులగురించి మరియు టెండర్ ప్రక్రియ ఎస్టిమేషన్ గురించి అడిగి తొందరగా పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అహుడా ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించినారు.

## పేద కుటుంబానికి సహకారం
## రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు రసూల్

పులివెందుల : మైదుకూరు నంద్యాల రోడ్డులోని వినాయక నగర్ లో నిరుపేద కుటుంబం లో విషాదం.. ఒక అన్న నలుగురు అక్క చెల్లెలు గతంలోని తల్లిదండ్రులు కాలయాపన చేశారు ఈరోజు వీధి వరించి అన్న షేక్ష గుండెపోటుతో మరణించాడు ఆడపిల్లలకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి పెద్దలు ఎవ్వరు లేక

దహనకాండ కు డబ్బులు లేక ఏమి చేయాలో తెలియని పరిస్థితి అదే వీధికి చెందిన పలు పెద్దలు దాతలు ఆర్థిక సహాయం చేయగా ఈ విషయం తెలిసిన రాష్ట్ర వైసీపీ నూర్ భాష అధ్యక్షులు ఓతూరు.రసూల్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ వంతు సహాయంగా పదివేల రూపాయలు నగదు అందించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ నూర్ భాషా డెవలప్మెంట్ సంఘ చైర్మన్ మైదుకూరు నూర్ భాషా సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు హెూటల్ మస్తాన్ ఖాసింపిన మహబూబాబాద్ భాష తదితరులు పాల్గొన్నారు..

## రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో భేటీ అయిన ఆర్టీసీ రీజనల్ జోన్ బోర్డు చైర్మన్లు

### మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎస్ఆర్టీసీ నూతన బోర్డ్‌ను డైరెక్టర్లు

విజయనగరం : ఆర్టీసీ వ్యవహారాలపై, పర్యవేక్షించవలసిన అంశాలపై చర్చ రాష్ట్రంలోని ఆర్టీసీ రీజనల్ జోన్ బోర్డు చైర్మన్లు నూతనంగా ఏర్పడిన ఆర్టీసీ బోర్డు డైరెక్టర్లు, విజయనగరం జోనల్ చైర్మన్ దున్నుదొర, విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు సచివాలయంలోని రవాణా శాఖ మంత్రి చాంబర్ లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రెండేళ్లు పాటు ఆర్టీసీ వ్యవహారాలు పర్యవేక్షించావాల్సిన అంశాలపై బోర్డు డైరెక్టర్లు తో మంత్రి చర్చించారు.

## విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన అడవి శాఖ

శ్రీ సత్యసాయి జిల్లా : శ్రీ సత్య సాయి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు జడ్పీహెచ్ఎస్ పాఠశాల పుట్టపర్తి విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడమైనది. ర్యాలీ నందు అటవీశాఖ, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ నేషనల్ ఫారెస్ట్ పాలసీ ప్రకారం 33% భూమి పచ్చదనంతో నిండి ఉండాలని కానీ ఈ లక్ష్యానికి మనం సుమారుగా 13% వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. అడవులను అగ్ని బారి నుండి కాపాడుకొనగలిగితే కొంతమేర లక్ష్యాలను చేరుకోగలమనీ, అటవీ ఏతర భూములలో, వ్యవసాయ భూములలో మొక్కలు నాటి సంరక్షించడం వలన మరియు చిట్టడవులు పెంచడం వలన 33% లక్ష్యం పూర్తవుతుందని తెలియజేశారు. ఇందులో డిఎస్పి-పుట్టపర్తి, యామిని సరస్వతి అటవీ క్షేత్ర అధికారి బుక్కపట్నం, శ్రీనివాసులు రెడ్డి అటవీ క్షేత్రాధికారి-పెనుకొండ మరియు గుర్రప్ప అటవీ క్షేత్రాధికారి-కదిరి మరియు డివిజన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ప్రగతి అదే పి-4 పాలసీ లక్ష్యం

### జీరో పావర్టీ, పి-4 అమలు ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్

పుట్టపర్తి, : ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందని.. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి-4 ప్రణాళికపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా

సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్టనర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

అనంతపురం, : సేవాఘడ్ లో ఈనెల13, 14, 15వ తేదీలలో నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సేవాఘడ్ లోని సమావేశం మందిరంలో ఈనెల13,14,15వ తేదీలలో గుత్తి మండలం సేవాఘడ్ లో నిర్వహించే సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 13 నుండి 15వ తేదీ వరకు గుంతకల్లు, గుత్తి రైల్వేస్టేషన్‌ల నుంచి సేవాఘడ్ కు ప్రత్యేక బస్సులు నడపాలని, ఇంకా అవసరమైతే వివిధ ప్రాంతాలనుండి బస్సులు నడపాలని ఎపిఎస్ఆర్‌టిని అధికారులకుసూచించారు. సేవాఘడ్ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా మద్యాన్ని నిషేధించాలని, పోలీసు శాఖతో సమన్వయంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సేవాఘడ్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుండి పొదలను తొలగించడంతోపాటు సేవాఘడ్ కు దిశా నిర్దేశం చేసే సూచిక బోర్డులను తెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషలలో ఏర్పాటు చేయాలన్నారు. సేవాఘడ్ ఆలయ ప్రాంగణంలో , ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వారు పోలీస్ శాఖ తో సమన్వయం చేసుకుని బారికేడింగ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. సేవాఘడ్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లును ఫిబ్రవరి 12 లోపు పూర్తిచేయాలని, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడానికి సేవాఘడ్ వద్ద 3-4 బృందాలను నియమించాలన్నారు. సేవాఘడ్ వద్ద అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరుగా ఏర్పాటు చేయాలని, జనరేటర్లను ఏర్పాటు చేయాలని, స్టాల్స్ఏర్పాటు చేసినప్రాంతాల్లో కరెంటు తీగలు కిందకి రాకుండా చూడాలనన్నారు.ఈ కార్యక్రమం జరిగే పరిధిలో ఎక్కడా కూడా చీకటి లేకుండా విద్యుత్ కాంతులు ఉండే విధంగా చూడాలని,విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. సేవాఘడ్ వద్ద వచ్చే భక్తులకు త్రాగునీరు, తాత్కాలిక కుళాయిలు, వాటర్ ట్యాంక్‌లను, ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని,ఈ విషయంలో గుంతకల్లు, గుత్తి మున్సిపల్ కమిషనర్లుతో,పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంచేసుకుని పని చేయాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్తకు సంబంధించి రెండు రకాల చెత్తను సేకరించే విధంగా డస్ట్ బిన్ లను వివిధ ప్రాంతాలలో ఉంచాలని, ఆదేశించారు. బేతపల్లి, నాగసముద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందితో వైద్య శిబిరాలు రెండు ప్రాంతాలలో నిర్వహించాలని, అత్యవసర మందులు,ఓఆర్ఎస్ పాకెట్లు, 104 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు సూచించారు. మార్గనిర్దేశం చేయడానికి మరియు దిశానిర్దేశం చేయడానికి సేవాఘడ్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. శిశు సంక్షేమ శాఖ వారు రెండు ప్రాంతాలలో శిబిరాలు ఏర్పాటు చేయాలని అలాగే పాలు అవసరమైన పిల్లలకు అందించే విధంగా చూడాలని , ఒక బెడ్ ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భోజనం చేసే ప్రాంతాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, అలాగే తాగునీటి ట్యాంకులను ఉంచాలని,పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ సభ్యులు వాలంటీర్స్ కు డ్రెస్ కోడ్, ఐడి కార్డులతో ఉండేలా చూడాలని,సేవాఘడ్‌కు వచ్చే భక్తులకు ఏర్పాట్లు,సౌకర్యాలు కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని గిరిజన సంస్కృతిని చాటిచెప్పే ప్రదర్శన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రూ.50 లక్షలు మంజూరు చేసిందని,ఈ కార్యక్రమం కోసం జాయింట్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో డిపిఓ, సీఈవో జడ్పీ, డి ఎల్ డి వో, ఆర్డీవో గుంతకల్, తహసిల్దార్ ఎంపీడీవో తదితరులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని కార్యక్రమాలను పూర్తి చేయుటకు అధికారులు, ట్రస్టుసభ్యులు సమన్వయం చేసుకుంటూ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల పరిశీలనలో భాగంగా సేవాఘడ్ లోని జగదాంబ దేవి ఆలయం, సేవాలాల్ మహారాజ్ ఆలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పూజలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సేవాలాల్ మహారాజ్ ఫోటోను అందించి,శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సమావేశంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు రెడ్డి, డిఎల్ డిఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, సంత్ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలోమాతృభాష తెలుగు ను కూడా బోధించాలి.

### విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విద్యా బోధన చేయాలి

### ."పుస్తకోపహార్" ద్వారా ఆసక్తి ఉన్నవారు పుస్తకాలను అందించాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం,: కేంద్రీయ విద్యాలయలో మాతృభాష తెలుగు ను కూడా బోధించాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, గుత్తి నందు 3 వ విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రానున్న యేడాది (2025-26) మార్గదర్శకాల ప్రకారం తరగతి సీట్లను పెంచి అడ్మిషన్స్ కూడా పూర్తి చేయాలన్నారు.కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరికీ జీతాలు, హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి ప్రతి నెల 5వ తేదీ లేదా అంతకు ముందే చెల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి పరీక్ష ముగిశాక మరియు ప్రతి నెల చివరి పనిదినం నాడు పేరెంట్స్ మీటింగ్‌లునిర్వహించాలన్నారు.పిల్లల సమాధాన పత్రాలను తల్లిదండ్రులకు చూపాలని, సబ్జెక్ట్ టీచర్లు మరియు తల్లిదండ్రుల మధ్య విద్యాపరమైన మెరుగుదల కోసం సూచనలు, సలహాలతో కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. 2020 ప్రకారం, ఉపాధ్యాయులు మార్గదర్శకాల ప్రకారం వారి బోధనా అభ్యాస పద్ధతులను నవీకరించడానికి మరియు పాఠ్యాంశ మార్గదర్శకాలతో తాజాగా ఉంచడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వర్క్‌షాప్‌లు మరియు శిక్షణ పొందాలని అన్నారు. నిరుపయోగంలో ఉన్న వస్తువులు, ఫర్నిచర్ ను ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం తొలగించి వాటి ద్వారా వచ్చే మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలన్నారు. 2025-26 సంవత్సరానికి కాంట్రాక్టు ఉపాధ్యాయుల నియామకం కోసం ఇంటర్వ్యూల నిర్వహణ ప్రభుత్వ ఆదేశాలనుసారం నియామకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జ్యోతి నిర్మల ఇంగ్లీష్.ద్వారా స్టాఫ్ క్వార్టర్ ఖాళీ చేయాలని 2025, జనవరి నెలలో మూడు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించడం లేదన్నారు.అందువల్ల చాలా మంది అర్హులైన ఉపాధ్యాయులకు స్టాఫ్ క్వార్టర్ కేటాయించలేక పోతున్నామని ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ నుకోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆర్టీవో మరియు ఎస్సీలకు తగు సూచనలు జారీ చేశారు.అలాగే -సంగీతం టీచర్ జితేంద్ర భట్టి అనుమతి లేకుండా పాఠశాల క్యాంపస్ నుండి వెళుతున్నాడని,అతను ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకోవడంతో పాటు, తరచుగా సెలవు దరఖాస్తును సమర్పించడం లేదన్నారు.అంతే కాకుండా, అతను నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఛారిటబుల్ ట్రస్ట్‌ను నడుపుతున్నాడని, పాఠశాల కార్యకలాపాలకు కూడాఆటంకం కలిగించేలా తల్లిదండ్రులను ప్రేరేపిస్తున్నాడని కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయగా వారిపై ప్రభుత్వం నియమ,నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కేంద్రీయపాఠశాల నందు "పుస్తకోపహార్" ద్వారా ఒక తరగతి నుండి మరొక తరగతికి వెళ్లే సమయంలో విద్యార్థులు వారి బాగున్న పుస్తకాలను లైబ్రరీలో ఇచ్చి వారి పేదలను నమోదు చేస్తున్నారని, ఆ పుస్తకాలను పుస్తకాలు కొనలేని పిల్లలకు ఉపయోగపడే విధంగా ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలన్నారు.అంతేకాకుండా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మంచి పుస్తకాలను,నవలలను, పోటీ పరీక్షలకు పనికి వచ్చే పుస్తకాలు,విద్యార్థులకు ఉపయోగపడే ఎటువంటి పుస్తకాన్ని అయినా ఇస్తే వారి పేర్లను నమోదుచేసి లైబ్రరీలో ఉంచాలని,ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో గుత్తి తహసిల్దార్ ఓబులేసు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అసిస్టెంట్ కమిషనర్లు టి.ప్రభుదాస్, శ్రీమతి పి అనురాధ, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మల్కి సబ్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉష, జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం ఉషారాణి, యోగ మాస్టర్ రామకృష్ణారావు, కోఆపరేట్ నెంబర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11 నుంచి పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

### -శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి

(పులివెందుల: భారతదేశంలో మధ్యరంగ క్షే త్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణలు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ, 15వ తేదీన గరుడ వాహన సేవ, 16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం 17వ తేదీన బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఫిబ్రవరి 11వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని అనంతరం అదే రోజు ఉదయం 9 గంటల నుంచి సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం 6 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీరంగనాథ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. 12వ తేదీన సింహ వాహన సేవ ,13వ తేదీన చేసే వాహన సేవ ,18వ తేదీన అశ్వవాహన సేవ, 19వ తేదీన హంస వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 17వ తేదీన రాత్రి ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు ఊరేగింపు ఉంటుందన్నారు.

**.బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు.**

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాత్రి 8 గంటల నుంచి పూలంగళ్ల సర్కిల్ వద్ద ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. 11వ తేదీన శ్రీ పడమటి వీరాంజనేయ స్వామి దేవస్థానం బృందం వారిచే తాళం భజన కార్యక్రమం ఉంటుంది. 12వ తేదీన నులిగొమ్మ శ్రీధర్ శర్మ గారిచే భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం అనంతరం ప్రమీల భాగవతారిణి వారిచే హరికథ కాలక్షేపం ఉంటుంది. 13వ తేదీన శ్రీ యువ రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 14వ తేదీన గాలివీడు డాక్టర్ నాగేశ్వరరావు బృందం వారిచే సాసవల చిన్నమ్మ కథ ఉంటాయి. 15వ తేదీన ఎక్సలెంట్ నాగార్జున స్కూల్ పులివెందుల విద్యార్థులచే డాన్స్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయి. 16వ తేదీన పులివెందుల రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మ రథోత్సవం 17వ తేదీన ఉదయం నాగయ్య బృందం వారిచే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వేషధారణ నృత్యాలు, గురువులు అంకన్న అమర్నాథ్ బృందం చే చెక్కభజన కార్యక్రమం ఉంటుంది. 18వ తేదీన శివ జ్యోతి నాటక కళానికేతన్ వారికి నవరత్నాలు డ్రామా ప్రదర్శిస్తారు. 19వ తేదీన శ్రీ వాల్మీకి నాట్యమండలి పులివెందుల వారిచే సత్య హరిచంద్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

## అనంత మిత్ర పంచాయతీ రాజ్ శాఖ సమస్యల ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

అనంతపురం, : అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని మున్సిపాలిటీ సమస్యలు అంశంపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రజలకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నుండి కుళ్లాయిస్వామి మాట్లాడుతూ తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని, సత్యసాయి వాటర్ రెండు వారాలకు ఒకసారి వస్తున్నాయని, ఎందువల్ల అని అడిగితే జీతాలు రావట్లేదని, పైపులు పోయాయని చెప్పడం జరుగుతున్నదని, తాగునీటితో చాలా ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ సత్యసాయి వాటర్ స్కీం నందు ఏవైనా సమస్యలు ఉంటే పరిశీలించి మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. బుక్కరాయసముద్రం మండలం, ఎస్సీ కాలనీ నుండి గురుమూర్తి మాట్లాడుతూ కాలనీలో మెయిన్ రోడ్డు నుండి కాలనీకి రోడ్డు లేదని దాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే నివసిస్తున్న ఇంటికి పట్టా కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ రోడ్డుకు సంబంధించి పంచాయతీ అధికారులు వచ్చి పరిశీలించిన తరువాత ఏ నిధులలో దానిని పూర్తిచేయాలో చూసి రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని, అలాగే మీరు నివసిస్తున్న ఇల్లు గ్రామకంఠంలో ఉందా, ప్రభుత్వ భూమిలో ఉందా అధికారులు పరిశీలించి దానిని ఏ విధంగా పరిష్కరిస్తామనేది మీకు చెప్పడం జరుగుతుందన్నారు. రామగిరి మండలం చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ.. మా అమ్మమ్మ ని ఆరోగ్యం బాగా లేనందువలన సూపర్ హాస్పిటల్లో జాయిన్ చేశామని, ఆసుపత్రిలో ఎటువంటి సదుపాయాలు లేవని, వీల్ చైర్ లో తీసుకెళ్లాలంటే 200 నుండి 300 వరకు అడుగుతున్నారని, యూరిన్ పైప్ వేయాలంటే 500 అడుగుతున్నారని, సెలైన్ బాటిల్ పూర్తి అయినా కూడా నర్సులు స్పందించడం లేదని, బిడ్డపై దుప్పట్లు మార్చడం లేదని, బాత్రూంలో శుభ్రంగా లేవని, ఏదైనా అడిగితే వారు ఇది ప్రైవేట్రు కాదని, అన్ని ఉచితంగా చేస్తున్నామని చెబుతున్నారని, ఇరిటేషన్ తో గట్టిగా అరుస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మీరు ఉన్నటువంటి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని, ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు సూచించడం జరుగుతుందని, అలాగే ఎక్కడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్లనూరు మండలంకు చెందిన రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గోకులం పథకం ద్వారా రేకుల షెడ్డు ను ఏర్పాటు చేసుకున్నామని నవంబర్ లో ప్రారంభించి పూర్తి చేయడం జరిగింద

## ఊహకందని కథతో ఈనెల
# 14న విడుదల కాబోతున్న తల చిత్రం
### విశాఖలో సందడి చేసిన తల చిత్ర యూనిట్.

విశాఖపట్నం : రణం చిత్రం ద్వారా దర్శకుడుగా సత్తా చాటారు అమ్మ రాజశేఖర్. తాజాగా ఆయన 'తలా' చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా విశాఖలో తల చిత్రం యూనిట్ సందడి చేసింది. సిరిపురం లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా తల సినిమా విడుదల కానుంది అని ,ప్రేక్షకులు అంచనాలకు అందని ఎన్నో మలుపులతో తల సినిమా ఉండబోతుందని పేర్కొన్నారు.తల సినిమాతో వయలెంట్ వేలంటైన్స్ డే అవుతుందని ఆయన చమత్కరించారు. తాను దర్శకత్వం వహించిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందన్నారు. ప్రస్తుతం టీనేజ్ ప్రేక్షకులే అధికంగా సినిమాలకు వస్తున్నారని అన్నారు. హీరో రాగిణి రాజ్ మాట్లాడుతూ, చాలా మంది నటులు ప్రేమ కథలతోనే పరిచయం అవుతారని గుర్తు చేశారు. కానీ తాను ఓ మంచి కంటెంట్ ఉన్న కథతో హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నానని తెలిపారు. కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ సినిమా కనెక్ట్ అవుతుందని ఆశభావం వ్యక్తం చేసారు.అనంతరం కామెడీనటుడు అవినాష్ మాట్లాడుతూ, బిగ్ బాస్ షో లో ఇచ్చిన మాట ప్రకారమే అమ్మ రాజ శేఖర్ ఈ సినిమాలో తనకు అవకాశం ఇచ్చారని ధన్యవాదాలు తెలిపారు.కచ్చితంగా ఈ ప్రేమికుల దినోత్సవం నాడు వైలెంట్ వాలెంటైన్ గా హీరో అందరికీ నచ్చుతాడని తెలిపారు.ఈనెల 14న రిలీజ్ కాబోతుందని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు .అనంతరం చిత్ర సహనిర్మాత రాధ రాజశేఖర్ మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ దర్శకుడు అమ్మ రాజశేఖర్ చిత్రాలు ఎంతో వైవిధ్యంగా ఉంటాయని ,ముందు చిత్రాలు ప్రకారం ఈ సినిమా కూడా ప్రేక్షకులకు మంచి వినోదం అందిస్తుందని, కథ నచ్చి తాముకూడ సినిమాలో భాగస్వామ్యం అయ్యామన్నారు .దీప ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ సమర్పణ లో ఈ చిత్రం రాబోతుందని చెప్పారు.

# కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం గ్రౌండ్ బ్రేకింగ్ రోబోటిక్ -అసిస్టెడ్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించింది

**వినూత్న శస్త్రచికిత్స సంక్లిష్ట మోకాలి కీళ్ళనొప్పులను ఒకే విధానంలో చికిత్స చేస్తుంది, 50 ఏళ్ల రోగికి వేగంగా కోలుకోవడం మరియు మెరుగైన ఫలితాలను అందిస్తుంది.**

**కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం లోని రోగుల కొరకు అధునాతన హెల్త్కేర్ సెంటర్గా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.**

విశాఖపట్నం : ఆరిలోవ : తీవ్రమైన మోకాలి ఆర్థరైటిస్తో బాధపడుతున్న 50 ఏళ్ల రోగికి విశాఖపట్నంలో, కేర్ హాస్పిటల్స్ లోని సర్జన్లు రోబోటిక్ సహాయంతో మొత్తం మోకాలి మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. ఈ సాధన, ఆర్థోపెడిక్ కేర్ లో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. రోగి గతంలో ఎడమ తొడ ఎముకలో పగులుకు గురయ్యారు .ఇది కోణీయ వైకల్యంలో నయమైంది. ఇది తీవ్రమైన మోకాలి ఆర్థరైటిస్కు దారితీసింది. సాంప్రదాయ శస్త్రచికిత్స ప్రోటోకాల్లకు సాధారణంగా ఇంప్లాంట్ను తొలగించడం, వైకల్య సవరణ మరియు మోకాలి మార్పిడిని కొనసాగించే ముందు 18 నెలల నిరీక్షణ కాలం అవసరం కాబట్టి లోపల ఇంప్లాంట్ ఉండటం కేసును మరింత క్లిష్టతరం చేసింది. అయినప్పటికీ, రోబోటిక్ సర్జరీ యొక్క అధునాతన సామర్థ్యాలకు ధన్యవాదాలు, మా బృందం ముందుగా ఉన్న ఇంప్లాంట్ను తొలగించకుండా ఒకే శస్త్రచికిత్సా విధానంలో వైకల్యం మరియు ఆర్థరైటిస్ రెండింటినీ పరిష్కరించగలిగింది.అసమానమైన ఖచ్చితత్వం మరియు సామర్థ్యాన్ని అందించే వెలిస్ రోబోటిక్ సిస్టమ్, సాంప్రదాయిక శస్త్రచికిత్సలలో అవసరమైన కొన్ని దశలను దాటవేయడానికి సర్జన్లను దోహత పడింది. ఈ విధానం కోణీయతను సరిచేయడమే కాకుండా, కీళ్ల నష్టాన్ని పరిష్కరించడం ద్వారా రోగికి తక్షణ నొప్పి ఉపశమనాన్ని అందించింది. కేర్ హాస్పిటల్స్ లోని ఆర్థోపెడిక్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రవి చంద్ర వట్టిపల్లి ఈ ప్రక్రియ గురించి మాట్లాడుతూ, "ఇది కీళ్ళ శస్త్రచికిత్సలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. రోబోటిక్ టెక్నాలజీ సాయం ఉపయోగించడం ద్వారా మేము విజయవంతంగా సాధించాము. సాంప్రదాయిక దశల ప్రక్రియల పరిమితులు రోబోటిక్స్ అందించే ఖచ్చితత్వం మరియు వ్యక్తిగతీకరణ మాకు రోగి యొక్క ప్రత్యేకమైన అనాటమీకి శస్త్రచికిత్స సరైన అమరిక, మెరుగైన కార్యాచరణ మరియు వేగవంతమైన రికవరీని నిర్ధారిస్తుంది." బలహీనపరిచే మోకాలి నొప్పి మరియు పరిమిత కదలికలతో బాధపడుతున్న రోగి ఇప్పుడు కోలుకునే మార్గంలో ఉన్నారు మరియు త్వరలో పూర్తి పనితీరును తిరిగి పొందగలరు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స గతంలో అధిక-రిస్క్ లేదా అవసరమైన సుదీర్ఘ చికిత్స సమయపాలనగా పరిగణించబడే సంక్లిష్ట సందర్భాల్లో, కీళ్ళ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేయడంలో రోబోటిక్ సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. కేర్ హాస్పిటల్స్ పేషెంట్ ఫలితాలను మెరుగుపరచడానికి మరియు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్ మార్క్ ను సెట్ చేయడానికి అత్యాధునిక సాంకేతికతను అవలంబించడంలో ముందుంది.

**కేర్ హాస్పిటల్స్ గురించి:**

భారతదేశంలోని ప్రముఖ హెల్త్కేర్ ప్రొవైడర్లలో ఒకటైన కేర్ హాస్పిటల్స్, ప్రత్యేకతల పరిధిలో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. రోగి కేంద్రీకృత సంరక్షణ, ఆవిష్కరణలు మరియు కమ్యూనిటీ ఆరోగ్య కార్యక్రమాలపై బలమైన దృష్టితో, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో కేర్ హాస్పిటల్స్ కీలక పాత్ర పోషిస్తూనే ఉన్నాయి. హాస్పిటల్స్ గ్రూప్ భారతదేశంలోని 6 రాష్ట్రాల్లోని 7 నగరాల్లో 17 ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను నిర్వహిస్తోంది. హైదరాబాద్, భువనేశ్వర్, విశాఖపట్నం, రాయ్పూర్, నాగ్పూర్, ఇండోర్లలో నెట్వర్క్ ఉనికిని కలిగి ఉంది. మరిన్ని వివరాలకు వి సతీష్ కుమార్ (9494258679) ను సంప్రదించండి అని తెలియచేసారు.

## పిఠాపురం నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

పిఠాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికులు ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ గారు.... ....ఈ రోజు పిఠాపురం నియోజకవర్గంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పిఠాపురం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు మాజీ టీడీపీ ఇంచార్జీ వర్మ గారితో పిఠాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికులు , రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ గారు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వం ద్వారా 6వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇస్తుందని అన్నారు.

## మాజీ శాసనసభ్యులు మరియు చైర్మన్ పీల గోవింద్

నారాయణ గార్ల పిఠాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎలక్షన్లో పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈరోజు పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్మ పీలగోవింద గారు, వాసిరెడ్డి ఏసుదాసు గారు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందరం కలిసి ఎస్ఎఫ్ఐ స్కూలు, నారాయణ స్కూల్ ఆదిత్య, స్కూల్ ఆదర్శ స్కూల్లో గల పట్టభద్రులు టీచర్స్ ను అందరినీ కలిసి కూటమి బలపరిచిన అభ్యర్థి పెరరాబత్తుల రాజశేఖర్ గారికి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ కి ఎప్పుడు నుంచో పెండింగ్ అన్న ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు ఇవన్నీ వచ్చాక కూటమి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్ అందరికి కూడా సపోర్ట్ గా ఉండి వారి నిలబడే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తా ఉంది అని చెప్పి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కొండేపూడి ప్రకాష్, పిల్లి చిన్న, కౌన్సిలర్లు బంగారు బాబు మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముదిరాజ్ సంఘం.

శేరిలింగంపల్లి : గురువారం జరిగిన కుల సంఘం మీటింగ్ లో సంఘం యొక్క ఆశయాలు సంఘము యొక్క దిశా నిర్దేశం మొదలైన చర్చించడం జరిగింది. దీనికి సంఘం సభ్యులు అందరూ జై ముదిరాజ్ జై జై

ముదిరాజ్ అనుకుంటా నినాదాలతో సంఘాన్ని హోరెత్తించారు. పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘానికి సంబంధించిన వెంకటయ్య హఠాత్ మరణం చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న ముదిరాజ్ సంఘం సభ్యులు అందరూ కలిసి వెంకటయ్య భార్యకు ముదిరాజ్ సంఘం తరఫునుంచి కొంత మొత్తాన ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మా ముదిరాజ్లకు ఎల్లపుడు మా సంఘము తోడు ఉంటది అని ఎవరు బాధ పడొద్దు అని సాయి నందన ముదిరాజ్ చెప్పుకొచ్చారు.

## సమాజం కోసం మనం సైతం!

అమరావతి, : ప్రతి ఒక్కరూ సమాజం గురించి ఆలోచించి.... సమాజానికి ఏదో ఒకటి చేయాలని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. తలసీమియా బాధిత పిల్లల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ షో గురించి వివరించేందుకు సంగీత దర్శకుడు తమన్‌తో కలిసి గురువారం ఆమె విజయవాడలో మీడియాతో మాటాడ్లారు. "సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు స్థాపించాం. తలసీమియా బాధిత పిల్లలకు రెండు లేదా నాలుగు నెలల్లో రక్తమార్పిడి చేయాల్సి ఉంటుంది. దీనికి ఎంతో రక్తం అవసరం. ప్రతి ఒక్కరూ, కుటుంబ సభ్యులతో సహా రక్తదానం చేయాలి. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసీమియా సెంటర్లు ప్రారంభించాలని అనుకున్నాం. ఈ సెంటర్లకు నిధుల సేకరణ కోసమే ఈ మ్యూజికల్ షో ఏర్పాటు చేశాం. దీని గురించి చెప్పగానే తమన్ అంగీకరించారు. మా ట్రస్ట్ చేసే కార్యక్రమాలు చూసిన తర్వాత షో మొత్తం ఫ్రీగా చేస్తానని అంగీకరించారు" అని భువనేశ్వరి తెలిపారు. ఈనెల 15వ తేదీన విజయవాడలో 'యుఫోరియా మ్యూజికల్ షో' పేరుతో దీనిని నిర్వహిస్తున్నామని... బుక్ మై షోలో టికెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

### ప్రభుత్వాన్ని సాయం అడగను...

రెండు రాష్ట్రాల్లో తలసీమియా సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. "ప్రస్తుతం హైదరాబాద్‌లో చిన్న సెంటర్‌ను ఏర్పాటు చేశాం. అది సరిపోవడం లేదు.

# రైతులకు గుర్తింపు సంఖ్యలు జారీ

పాచిపెంట మన్యం జిల్లా.. రైతులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్యలు అవసరమని అన్ని పథకాలకు ఈ సంఖ్యతో అనుసంధానం అవసరం కాబట్టి రైతులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్యలు త్వరగా జారీ చేయాలని వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు తెలిపారు. కోటికి పెంట రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారము గుర్తింపు సంఖ్యల జారీ వేగవంతం చేయాలని విత్తనాలు ఎరువులు పంపిణీ, పంట రుణాలు, పంటల భీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, వంటి అన్ని పథకాలకు ఈ సంఖ్య అవసరమని తెలిపారు. గ్రామాలలో వి ఏ ఏ లు రైతులకు అందుబాటులో ఉండాలని ఈ క్రమ సంఖ్యల జారీ విషయమై గ్రామంలో పెద్దలకు రైతులకు అందరకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే క్రమ సంఖ్యలు జారీ చేసే విషయంలో దండోరాలు కూడా వేయించాలని తెలిపారు. రైతులు విధిగా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి క్రమసంఖ్యలను పొందాలని దీనికి గాను రైతులు యొక్క పొలం ఆన్లైన్లో ఉండాలని ఫోన్ నెంబర్ ఆధార్ తో అనుసంధానం జరగాలని తెలిపారు. ముందుగా భూ యజమానులకు జారీ చేసిన తర్వాత కౌలుదారులకు ,డి పట్టా దారులు, మరియు ఇతర వ్యవసాయదారులకు క్రమ పద్ధతిలో ప్రత్యేక గుర్తింపు సంఖ్యలు జారీ చేయబడతాయని తెలిపారు. కర్రీ వలస లో

గులి రాగి : రైతులు కంది అప్పన్న కంది త్రినాథ పొలంలో ప్రకృతి సేద్య ఎల్ టు నరసింహమూర్తి ఆధ్వర్యంలో గులి రాగి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేయబడింది. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి, మాట్లాడుతూ గులిచోడి పద్ధతిలో దిగుబడులు దాదాపు రెట్టింపు అవుతాయని కాకపోతే గులి పద్ధతిలో చోడి పంట నాటాలంటే 20 రోజులు లోపు వయసున్న నారు ఒక్కొక్క మోన 18 ఇంచులు దూరంలో నాటుకోవాలని నారు ముదిరితే రెండు మూడు మొనలు అడుగు దూరంలో నాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఎం టి శ్రీరాములు నాయుడు యల్ వన్ కరి శ్రీను ఐ సి ఆర్ పి సుమలత పాల్గొన్నారు.

# వివాదంగా మారుతున్న కల్వర్టు నిర్మాణం

**- ఎండార్స్మెంట్లో తన పేరుపై ఫిర్యాదు**

**- సర్పంచ్, తాసిల్దార్ మధ్య తీవ్ర వాగ్వివాదం**

గజపతినగరం: : .. మండలంలోని మధుపాడ గ్రామపంచాయతీ పరిధిలో గల ఒక ప్రైవేటు స్థలములో ఇరిగేషన్ అధికారులు చేపడుతున్న కల్వర్ట్ నిర్మాణంలో సరికొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. దీంతో కల్వర్టు నిర్మాణ అంశము మరింత ముదిరి పాకాన పడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ కల్వర్టు నిర్మాణం కోసం తాను ఎటువంటి సంతకం చేయలేదని, ఎండార్స్మెంట్ లో తన పేరు ప్రస్తావించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం సాయంత్రం చిన్ని ఉషారాణి తాసిల్దార్ బి. రత్నకుమార్ కు ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 46 లోని 11, 12, 13 లో తనకి ఎటువంటి భూములు లేవని, అయినా తప్పుడు ధృవీకరణతో తన పేరు ఎండార్స్మెంట్లో పొందుపరచడం అక్రమమని ఆమె ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఉషారాణి తాజా ఫిర్యాదుతో ఈ వివాదం రోడ్డెక్కింది. ఈ ఫిర్యాదు సమయంలోనే అక్కడికి వచ్చిన మధుపాడ సర్పంచ్ కె.



పైడిపునాయుడు కలుగ జేసుకుని ఇది ముమ్మాటికి అక్రమ నిర్మాణం నిర్మాణమేనని, తన పంచాయతీలో తనకు తెలియకుండా నిర్మాణాలు ఎలా చేపడతారు అంటూ తాసిల్దార్ బి రత్నకుమార్ ను నిలదీశారు. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. తాసిల్దార్ రత్నకుమార్ ఒక అడుగు ముందుకు వేసి అందరూ నిర్గాంతపోయేలా ఆవేశంతో మాట్లాడారు. సర్పంచ్ పైడుపునాయుడును ఉద్దేశించి మర్యాదగా బయటికి వెళ్ళు నీకు చేతనైతే ఫిర్యాదు చేసుకో అంటూ కోపోద్రిక్తులయ్యారు. సుమారు ఇలా పావుగంట పాటు ఇద్దరు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయమై తాసిల్దార్ బి.రత్న కుమారుని విలేకరులు ప్రశ్నించగా, ఉషారాణి ఫిర్యాదు పై దర్యాప్తు చేపడతామని అన్నారు, సర్పంచ్ పైడిపినాయుడు తమ పరిధిలో లేని అంశాలను ప్రస్తావనకు తీసుకువస్తున్నారన్నారు. కల్వర్టు నిర్మాణం మంజూరు ఇరిగేషన్ అధికారులు చేశారని, దాన్ని నిలుపుదల చేసే అధికారం తమకు లేదన్నారు

## జిల్లా వ్యవసాయ అధికారి సందర్శన

గజపతినగరం : : జిల్లా వ్యవసాయాధికారి వి. టి . రామారావు గురువారం మండలంలోని శ్రీరంగరాజపురం , ఎం. వెంకటాపురం గ్రామాలల్లో ఇ - పంట సూపర్ చెక్ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా. శ్రీరంగరాజపురం రైతులతో మొక్కజొన్న పంటకు వాడాల్సిన ఎరువులు, పురుగు మందుల వినియోగం , చోడి పంట యొక్క ప్రయోజనాలు పై సూచనలు చేశారు .అగ్రిస్టాక్ పోర్టల్ లో రైతులకు ఒక



ప్రత్యేకమైన రిజిస్ట్రేషన్ నెంబర్ వచ్చే ప్రక్రియను పరిశీలించారు . రైతులందరూ తమ ఆధార్, పట్టాదార్ పుస్తకం ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ ను తీసుకొని, రైతు సేవ కేంద్రం సందర్శించిన ఎడల గ్రామ వ్యవసాయ సహాయకులు వారి వివరములతో ప్రతి రైతుకు ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆ తరువాత ప్రభుత్వం చేపట్టే వివిధ రాయితీ పథకాలలో ఈ ఐ.డిని వినియోగించడం జరుగుతుందన్నారు. అలాగే ఆయన ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది తయారు చేస్తున్న అగ్నాస్త్రం గురించి దీని ప్రయోజనాలపై రైతులకు వివరించారు . ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయాధికారి సి.హెచ్.ధనలక్ష్మి , టెక్నికల్ వ్యవసాయాధికారి లోకేష్ , గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ , వాసవి, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుడుమూరు రెవిన్యూ లో 48 సర్వే నెంబర్లు సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టలు ఇవ్వాలి

పాచి పెంట మండలం :పాచిపెంట మన్యం జిల్లా.. సాగు చేస్తున్న గిరిజనుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లానేత రెడ్డి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుడుమూరు భూ పోరాట కమిటీ నాయకులు సూకురు అప్పలస్వామి, కొర్ర రాజేష్, ఆధ్వర్యంలో గిరిజనుల సాగు చేస్తున్న భూములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నేత రెడ్డి వేణు మాట్లాడుతూ మూడేళ్ల కిందట గత ప్రభుత్వం సర్వే చేసిన వివరాలను నేటికీ కూడా బయట పెట్టకుండా రెవెన్యూ అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన సందర్భంగా కూడా గిరిజనులకు ఏ విషయం చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సులో సాగు చేస్తున్న గిరిజనులు భూములకు పట్టాల మంజూరు చేస్తామని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. దశాబ్ద కాలం పైగా పోరాటం చేసిన నేటికీ పట్టించుకోకుండా కాలయాపన చేయడం గిరిజనులు అన్ని విధాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 48 సర్వే నంబర్లు ఉన్న 782 ఎకరాలు ప్రభుత్వ భూమిని రికార్డులు చెబుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. సమస్య కొద్ది రోజుల్లో పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన మహిళలు మరియు గిరిజన సంఘం నాయకులు కొర్ర సుబ్బారావు, సిపిఎం నాయకులు కొర్ర శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

పెరవలి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక

## సంపాదకీయం

# కులాల సంగతులతోనే సర్వేకు సార్థకత!

షెడ్యూల్ కులాల (ఎస్సీలు) వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుని తెలంగాణ ప్రభుత్వం ఒక ముందడుగు వేసింది. నిస్సందేహంగా స్వాగతించాల్సిన పరిణామం ఇది. 30 ఏళ్లుగా వివిధ రూపాల్లో తెలుగునాట అనేక ఆందోళనలకు కారణమై ఎన్నో చిక్కుముడులున్న సమస్య పరిష్కారానికి ఒకదారి ఏర్పడింది. ఏ జటిల సమస్యకైనా నూటికి నూరుపాళ్లూ అందరికీ ఆమోదకరమైన పరిష్కారం ఉండదు. మొత్తం ఎస్సీలను మూడు సమూహాలుగా చేసి 1, 9, 6 శాతం చొప్పున రిజర్వేషన్లను కేటాయించటంపై అసంతృప్తులూ అసమ్మతులూ ఇప్పటికే కొన్ని వినిపిస్తున్నాయి. ఇవి రానున్న రోజుల్లో ఏ రూపం తీసుకుంటాయో ఇప్పుడే చెప్పలేం. కాలక్రమేణా సద్దుమణగనూ వచ్చు. కొత్త వాదనలతో కొంత కాలం కొనసాగనూ వచ్చు! ఏ సామాజిక సమస్యా నిరంతరం వాద ప్రతివాదాలతో, సంఘర్షణాత్మకంగా కొనసాగాలని ఎవ్వరమూ కోరుకోం. సమస్యలను సాధ్యమైనంతమేరకు తక్కువ అసమ్మతితో పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలనే అనుకుంటాం. వర్గీకరణ రాజ్యాంగబద్ధమేనని చెబుతూ తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు కొన్ని హెచ్చరికలనూ షరతులనూ పెట్టింది. కుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించకూడదన్నది అందులో ప్రధానమైంది. రిజర్వేషన్లు వర్తింపచేసే అన్ని రంగాల్లో ఒక కులం బాగా వెనుకబడి ఉందని గణాంకాల ఆధారంగా నిర్ధారించుకుని ఆ వెనుకబాటుని అధిగమించటానికి ఎంత శాతం రిజర్వేషన్లు అవసరమో అంత శాతం మాత్రమే ఉండేలా చూడాలనీ స్పష్టంచేసింది. జనాకర్షణ రాజకీయాల కోసం రిజర్వేషన్ల శాతాలను నిర్ణయించకుండా ముందుగా కట్టడి చేసే ఉద్దేశంతో సుప్రీంకోర్టు దీన్ని నిర్దిష్టంగా పేర్కొంది. ఒకవేళ ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా దీనికి భిన్నంగా రిజర్వేషన్ల శాతాలను నిర్ణయిస్తే కోర్టుకు రావచ్చనీ స్పష్టంచేసింది. న్యాయ సమీక్ష ముందు రిజర్వేషన్ల శాతాలు నిగ్గుతేలాల్సి వస్తుందనీ హెచ్చరించింది. ఈ పార్టీ ఆ పార్టీ అనే తేడాల్లేకుండా జనాకర్షణ, ఓట్ల రాజకీయాల కోసం నిర్హేతుక నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు పెట్టిన షరతులూ చేసిన హెచ్చరికల్లో ఔచిత్యం లేదని అనుకోలేం. ఈ నేపథ్యంలో వర్గీకరణ సమస్యపై జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక మొత్తాన్ని ప్రజల ముందు పెట్టి ఉంటే సముచితంగా ఉండేది. నివేదికలో ప్రధాన అంశమైన రిజర్వేషన్ల శాతాన్ని ఆమోదించిన తర్వాత ఆలస్యం చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉండకూడదు. రిజర్వేషన్ల శాతం నిర్ధారించటానికి ప్రాతిపదికగా ఉన్న సమస్త సమాచారాన్ని వెంటనే బయటపెట్టటం వలన అపోహలూ అపార్థాలూ తొలగిపోతాయి. సరైన గణాంకాలు ఉండకపోవటం మన సమాజంలో పెద్ద సమస్య. ప్రజాధనాన్ని ఎంతో ఖర్చుపెట్టి సేకరించిన గణాంకాలను అ ప్రజలకే వెల్లడించని సంఘటనలు మనకు చాలా ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేనే దీనికి నిదర్శనం. ఎంతో ఆర్భాటంగా, దేశంలోనే కనీవినీ ఎరగని రీతిలో సర్వేని చేపడుతున్నామని చెప్పి దాని గురించి అధికారికంగా ఒక్కమాటైనా మాట్లాడకుండా ఏళ్లపాటు మౌనం వహించటాన్ని ప్రజాస్వామిక నైతికత దృష్ట్యా ఏ మాత్రం సమర్థించలేం. ఎన్నో వైపుల నుంచి ఎందరో ఆ సర్వే ఫలితాలు వెల్లడించాలని కోరినా ఏళ్లపాటు కిమ్మనలేదు. వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా దాన్ని చక్కటి రంగులతో, గ్రాఫ్‌లతో కూడిన సంక్షిప్త నివేదికను అనధికారికంగా అందరికీ అందుబాటులోకి తెచ్చారు. రాజకీయాల కోసం సర్వేలను సమయానుకూలంగా దాచిపెట్టటమూ వెల్లడిచేయటమూ చేస్తారనటానికి ఇంతకంటే నిదర్శనం ఉండదు. విద్య, ఉద్యోగాలు, పదవుల్లో వివిధ కులాలకు దక్కిన ప్రాతినిధ్యంపై 1990ల నుంచి రాజకీయంగానూ ఇతరత్రానూ విపరీతంగా చర్చలు జరుగుతున్నాయి. వర్గీకరణ సమస్య కూడా ఆ చర్చల నుంచి ఊపిరిపోసుకుని ఆందోళనబాటను తీసుకుంది. వివిధ స్థాయి ఉద్యోగాల్లో మాల, మాదిగలతో పాటు ఇతర చిన్నకులాలకు దక్కిన ప్రాతినిధ్యం వెల్లడైతే మన సమాజంలో మార్పుల తీరుతెన్నులూ తెలుస్తాయి. వివిధ కులాలకు దక్కిన ఉద్యోగాల గురించి రాజకీయంగా చేసే వాదనలు, ప్రచారాలు స్థూలంగా నిజాలు కావచ్చు. కానీ స్థూల సమాచారం ఎప్పటికీ నిర్దిష్ట వివరాలకు సమానం కాదు. అందుకే ఉద్యోగాల్లోనూ, ప్రభుత్వం నుంచి సహాయం అందుకున్న పథకాల్లోనూ ఎవరు ఎక్కడున్నారో తెలియటం సామాజిక న్యాయం దృష్టితో చూస్తే చాలా అవసరం. ఎస్సీల వర్గీకరణ సమస్య ఉమ్మడి రాష్ట్రంలో ఊపిరిపోసుకుంది. కులగణన సమస్య అలా కాదు. దేశవ్యాప్తంగా కులగణన అవసరంపై ఉధృతంగా ప్రచారం చేసి దాన్నొక రాజకీయ అజెండాగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ కులగణన గురించి మాట్లాడని రోజులేదు. అగ్రకులాల ఆధిపత్యంతో నిండిపోయిన ఉన్నతాధికార వర్గంలో గుప్పెడుమంది బీసీల తలరాత రాస్తున్నారనీ అనేక సందర్భాల్లో విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టి సామాజిక న్యాయానికి చరిత్రాత్మక రీతిలో స్వీకారం చుట్టి దేశగతినే మార్చివేస్తామనీ చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కులగణన విషయంలో ముందుండి మార్గదర్శకంగా నిలబడతాయని కూడా ప్రకటనలు చేశారు.

# చెదిరిన డాలర్ డ్రీమ్స్

అక్రమ వలసల్ని సహించేది లేదనీ, అక్రమ వలసదారుల్ని అమెరికా నుంచి వెనక్కి పంపేవరకు నిద్రపోయేది లేదనీ చెబుతూ వస్తున్న అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు చేతల్లోకి దిగారు. సరైన పత్రాలు లేకుండా తమ దేశంలో ఉంటున్న భారత్‌కు చెందిన అక్రమ వలసదారుల్లో కొందరిని తొలి విడతగా వెనక్కి పంపేశారు. అమెరికాలోని టెక్సాస్‌లో శాన్ ఆంటోనియో నుంచి బయలు అమెరికన్ యుద్ధవిమానం బుధవారం మధ్యాహ్నం మన అమృత్‌సర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగడంతో కొత్త అంకం ఆరంభమైంది. ఆ ఖరీదైన సీ17 అమెరికా యుద్ధ విమానం నుంచి 104 మంది భారతీయ అక్రమ వలసదారులు వెనక్కి వచ్చినట్టు కథనం. వచ్చిన వారి పత్రాలనూ పరిశీలించి, ప్రాథమికంగా ప్రశ్నించి, వైద్యపరీక్షలు సైతం చేసి, ఎలాంటి నేర చరిత్రా లేదని నిర్ధరించుకున్నాక వారిని స్వరాష్ట్రాలకు పంపే పనిలో భారత పాలనా యంత్రాంగం నిమగ్నమైంది. గడచిన బైడెన్ హయాంలో 2024లో అమెరికాతో మన సంబంధాలు కొంత అడుగంటాక, తాజా ట్రంప్ ఏలుబడిలో వాటిని మళ్ళీ బలోపేతం చేసుకోవాలని మోదీ సర్కార్ భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ అక్రమ వలసల అంశం కొంత చీకాకు పరిచేదే అయినా, అనివార్యతల్ని గ్రహించి, సహనంతో సమస్యల్ని చక్కదిద్దుకోవడమే భారత్ ముందున్న మార్గం. పత్రాలు లేకుండా ఉంటున్నవారిని సహించేది లేదని హెచ్చరిస్తూ వచ్చిన ట్రంప్ జనవరి 20న అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అలాంటివారిని ఏరి ఏరి మరీ భారత్‌కు వెనక్కు పంపడం ఇది తొలిసారి. గతంలో, గ్వాటెమలా, పెరూ, హోండూరస్‌ల నుంచి చట్టవిరుద్ధంగా వలస వచ్చినవారిని తిరుగు టపాలో పంపేందుకు అమెరికా సైనిక విమానాన్ని వినియోగించింది. ఇప్పుడు మన విషయంలోనూ అదే చేసింది. వెనక్కి పంపేందుకు సిద్ధం చేసిన 15 లక్షల మంది జాబితాలో భారతీయులు 18 వేల మంది దాకా ఉన్నారట. అంటే, రానున్న నెలల్లో ఇలాంటి మరిన్ని విమానాల్లో వందల సంఖ్యలో మనవాళ్ళు వెనక్కి రానున్నారన్నది చేదు నిజం. అంటే, ఎంత స్నేహమున్నా అసలు సంగతికొచ్చే సరికి అగ్ర రాజ్యాధినేత భారత్‌తోనూ ముక్కుసూటిగానే ఉంటారన్నది సుస్పష్టం. నిజానికి, మెక్సికో, ఎల్‌సాల్వాడార్‌ల తర్వాత అమెరికాలో అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు భారతీయులే. అక్కడ అలాంటి భారతీయుల సంఖ్య దాదాపు 7.25 లక్షలని ఓ లెక్క. తాజాగా వెనక్కివచ్చినవారిలో పంజాబ్ (30 మంది), హరియాణా (33), గుజరాత్ (33), తదితర రాష్ట్రాల వారున్నారు. వీరిలో పిల్లలు, మహిళలు కూడా ఉండడం గమనార్హం. ఆ మాటకొస్తే, అమె రికా ఇలా అక్రమ వలసదారులైన భారతీయుల్ని వెనక్కిపంపడం కొత్తేమీ కాదు. గత అక్టోబర్‌లోనూ వంద మంది పంజాబ్‌కు తిరిగొచ్చారు. 2023 అక్టోబర్ నుంచి నిరుడు సెప్టెంబర్ ఆఖరు వరకు మొత్తం 1100 మంది ఇలా ఇంటి ముఖం పట్టినవారే! అగ్రరాజ్యాన్ని కలలస్వర్గంగా ఊహించుకుంటూ, అక్కడ జీవనం బాగుంటుందనే ఆశతో, డాలర్ల సంపాదనపై ఆకర్షణతో అక్కడకు సక్రమంగానో, అవసరమైతే అక్రమంగానో వెళ్ళి, స్థిరపడాలనే ధోరణి చాలాకాలంగా ఉన్నదే. ఒక లెక్క ప్రకారం ప్రపంచపు పెద్దన్న పంచన చట్టప్రకారమే దాదాపు 50 లక్షల మంది భారత జాతీయు లున్నారంటే మన అమెరికా మోజు ఎంతో అర్థం చేసుకోవచ్చు. దీర్ఘకాలంగా మన భారతీయుల్లో అంతకంతకూ అధికమవుతూ వచ్చిన ఆ మోజు ఫలితమే %-% అధికసంఖ్యలోని అక్రమ వలసలు. ముఖ్యంగా, పంజాబ్ లాంటి ప్రాంతాల నుంచి అలా వెళ్ళేవారు మరీ ఎక్కువ. స్థానిక పంజాబీ జాతీయంలో చెప్పాలంటే 'డాంకీ రూట్స్'లో (వాహనాలు మారుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళుతూ) అమెరికా చేరుకుంటారు. విదేశాల్లో బతుకు తెరువుకై తపిస్తున్న వ్యక్తుల ఆశల్ని సొమ్ము చేసుకుంటూ, ట్రావెల్ ఏజెన్సీలు భారీగా లక్షల్లో డబ్బు గుంజి, దొంగ వీసాలతో వారిని ఇలా దేశాల హద్దుల్ని దాటిస్తుంటాయి. సగటున ఏటా 90 వేల పైచిలుకు భారతీయులు ఇలా అక్రమంగా అమెరికాలో ప్రవేశించబోయి, పట్టుబడుతున్నారు. తల తాకట్టుపెట్టి, సరైన పత్రాలు లేకుండానే అందరి కళ్ళుగప్పి అలా హద్దులు దాటి వెళ్ళిన పలువురికి ఇప్పుడు కల చెదిరింది. ట్రంప్ రాకతో వారి కథ మారింది. చాలామందికి కన్నీరే మిగిలింది. తగిన పత్రాలు లేకుండా అమెరికాలోనే కాదు, ఏ దేశంలోనైనా ఏ జాతీయులు నివసించినా అది తప్పే. శిక్షార్హమైన నేరమే. ఇంతకాలం చూసీచూడనట్టు చెల్లిపోయినా, అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా తీర్చిదిద్దుతానంటూ ఇప్పుడు రెండోసారి పగ్గాలు చేపట్టిన ట్రంప్ ఖడ్గప్రహారం చేయడాన్ని తప్పుపట్టలేం. అందుకే, బాధితులు భారతీయులైనా మన దేశం మారుమాట్లాడ లేకపోతోంది. ఆ మాటకొస్తే, వ్యవస్థీకృత నేరాలకు దారి తీస్తున్నట్లు భావిస్తున్న అక్రమ వలసలకు భారత్ వ్యతిరేక మని మన విదేశాంగ శాఖ నొక్కి వక్కాణించాల్సి వచ్చింది. అదే సమయంలో భారతీయుల పునరా గమనానికి వీలు కల్పిస్తామనీ చెప్పాల్సి వచ్చింది. వాణిజ్య సుంకాల విధింపు సహా అనేక విష యాల్లో ట్రంప్ దూకుడు మీదున్న తరుణంలో అమెరికాతో దీర్ఘకాలిక స్నేహసంబంధాలకు ఇబ్బంది కలగకుండా మన దేశం ఆచితూచి వ్యవహరించక తప్పదు. ఆ కోణం నుంచి చూసినప్పుడు భారత్ వైఖరి సమంజసమే కాదు సహజం కూడా! అయితే, ఈ అక్రమ వలసల్ని ఆపాలంటే, అమాయకుల ఆశను సొమ్ము చేసుకొనే అక్రమార్కుల పనిపట్టాలి. అంతకన్నా ముఖ్యంగా, ఆశల పల్లకీలో అగ్రరాజ్యం వైపు ఉరికే మనవాళ్ళకు గౌరవప్రదమైన ఉపాధి, ఉద్యోగావకాశాలిక్కడే కల్పించడంపై పాలకులు దృష్టిపెట్టాలి. చిత్తశుద్ధితో అది చేయనంతకాలం ఈ

# పట్టుదల'- మూవీ రివ్యూ !

పబ్లిసిటి లేకుండా విడుదలైన 'పట్టుదల'

అజిత్ జోడీగా మెరిసిన త్రిష

ఆసక్తికరంగా లేని కథా కథనాలు

అజిత్ స్టైల్‌కు దూరంగా అనిపించే కంటెంట్

అజిత్ కుమార్ – త్రిష జంటగా మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'విడా మయూర్చి'. లైకా సంస్థ నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో 'పట్టుదల' పేరుతో అనువదించారు. అయితే తెలుగులో మినిమమ్ పబ్లిసిటి కూడా లేకపోవడంతో ఈ సినిమా విడుదలను ఎవరూ పట్టించుకోలేదు. ఒక సినిమా విడుదలకు కావాల్సిన కనీసస్థాయి పబ్లిసిటి కూడా లేకుండా రిలీజైన సినిమా ఇదే కావొచ్చు. ఇక ఈ సినిమా గురించి తెలుగులో పెద్దగా తెలియకపోవడంతో అంచనాలు కూడా ఏమీ లేవు. ఈ రోజు ఈ చిత్రం తెలుగులో విడుదలైంది. కథ: అజర్ బైజాన్‌లో జరిగే కథ ఇది. ప్రేమించి పెళ్లి చేసుకున్న అర్జున్ (అజిత్), కయల్ ((త్రిష) 12 ఏళ్లు కలిసి కాపురం చేసిన తరువాత విడిపోదామనుకుంటారు. ఇక కయల్ తన తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లిపోవాలనుకుంటుంది. ఇద్దరూ విడాకులకు ముందు తమ చివరి రోడ్ ట్రిప్‌గా భావించి బయలుదేరుతారు. తొమ్మిది గంటల ఈ జర్నీలో సెల్‌ఫోన్స్ కూడా పనిచేయవు. అయితే అనుకోకుండా వీళ్ల కారు బ్రేడ్‌డౌన్ అవుతుంది. ఈ ప్రయాణంలో పరిచయమైన రక్షిత్ (అర్జున్ సర్జా) దీపిక (రెజీనా కసాంద్ర)లతో కయల్ వెళ్లిపోతుంది. అసలు కయల్ వీళ్లతో వెళ్లిపోవాల్సిన అవసరమేమిటి? రక్షిత్, దీపిక వల్ల అర్జున్, కయల్ జీవితంలో చోటు చేసుకున్న మార్పులేమిటి? ఈ ఇద్దరి వల్ల వాళ్లు ఎదుర్కొన్న ఇబ్బందులేమిటి? వారితో వెళ్లిన కయల్ ఏమైపోతుంది? అనేవి కథలో ఆసక్తిని రేకెత్తించే అంశాలు. విశ్లేషణ: రోడ్ ట్రిప్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ సినిమా చూస్తుంటే గతంలో ఇదే లైన్‌తో వచ్చిన అనేక కథలు గుర్తుకువస్తాయి. భార్య కిడ్నాప్‌కు గురైతే భర్తను ఆమెను అన్వేషిస్తూ ఉండే ప్రయాణమే ఈ కథ. కథలో కొన్ని ట్విస్ట్‌లు ఉంటాయి. అయితే అంతగా ఆకట్టుకోవు. ఏ మాత్రం

ఉత్కంఠభరితంగా లేని సన్నివేశాలతో, ఏ పాత్ర ఎందుకు వస్తుందో.. తెలియని అయోమయంలో ఉంటాడు ప్రేక్షకుడు. ప్రథమార్థం స్లోగా ఉంటుంది. ఇక సెకండాఫ్ మాత్రం ప్రేక్షకుల సహనానికి పరీక్ష అని చెప్పాలి. అజిత్, త్రిషల మధ్య వచ్చే ప్రేమకథ కూడా రొటిన్‌గా ఉంటుంది. ఏ మాత్రం ఆకట్టుకోదు. అజిత్ లాంటి మాస్ హీరోని, విలన్‌లు హింసిస్తూ ఉంటే ఆయన మౌనంగా భరించడం అభిమానులకు ఏ మాత్రం నచ్చదు. ముందుగా ఈ సినిమా కోసం ఎంచుకున్న కథ – నేపథ్యం ఆసక్తికరంగా లేకపోవడంతో మిగతా సన్నివేశాలు కూడా ఆడియన్స్‌కు రుచించవు. అజిత్– త్రిష మధ్య ప్రేమ .. భార్యాభర్తల అనుబంధంలో ఉండే ఎమోషన్స్‌ను పండించడంలో దర్శకుడు ఫెయిలయ్యాడు. నటీనటుల పనితీరు: అజిత్, త్రిష జోడి తెరమీద చూడటానికి బాగుంది. అయితే అజిత్ కెరీర్‌లో ఇదొక ప్రయోగం అని చెప్పొచ్చు. తన పాత్రలో భిన్న కోణాల్ని చూపించారు. కయల్‌గా త్రిష కేవలం ప్రథమార్థానికే పరిమితం అయ్యింది. సెకండాఫ్‌లో రెజీనా పాత్ర నిడివి ఎక్కువ. ప్రతి నాయకుడి పాత్రలో అర్జున్ సర్జా మెప్పించాడు. సాంకేతిక విభాగాల్లో ఓం ప్రకాష్ కెమెరా పనితనం బాగుంది. అజర్ బైజాన్ పరిసర ప్రాంతాలను, కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో ఆయన ప్రతిభ కనిపిస్తుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం ఫర్వాలేదనిపించింది. ముగింపు: ఎటువంటి ఆసక్తికరమైన అంశాలు, సన్నివేశాలు లేకుండా ప్రేక్షకుల ముందుకొచ్చిన 'పట్టుదల', నీరసంగా కొనసాగుతూ నిరాశను కలిగిస్తుంది

# మంత్రి గొట్టిపాటితో గ్రానైట్ యజమానులు కీలక భేటీ

అమరావతి, ఫిబ్రవరి 06: గ్రానైట్ రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆ ఆసోసియేషన్ సభ్యులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలోని మంత్రి గొట్టిపాటి కార్యాలయంలో ఆయనతో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ రంగంలో నెలకొన్న సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి వారు తీసుకెళ్లారు. కూలీల కొరతతోపాటు గ్రానైట్ ఎగుమతులు సైతం తగ్గాయని తెలిపారు. అలాగే గిట్టుబాటు ధర సైతం దక్కడం లేదంటూ మంత్రి ఎదుట వారు వాపోయారు. ఈ నేపథ్యంలో అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానం అమలు చేయాలని మంత్రి గొట్టిపాటిని ఈ సందర్భంగా వ్యాపారులు కోరారు. అలాగే గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి విద్యుత్‌తోపాటు వివిధ రకాల రాయితీలు కల్పించాలని మంత్రి గొట్టిపాటికి గ్రానైట్ వ్యాపారులు, యజమానులు వివరించారు. పరిశ్రమకు సంబంధించి విద్యుత్‌తో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలను కల్పించాలని మంత్రికి వారు ఈ సమావేశంలో విజ్ఞప్తి చేయగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రంగం.. గ్రానైట్ పరిశ్రమ. ప్రస్తుతం ఈ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోంది. గ్రానైట్ ఓనర్లు.. తమ సమస్యలలో ముఖ్యంగా లీజు రెన్యువల్స్‌లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విజిలెన్స్ తనిఖీలు నిర్వహించిన సమయంలో క్వారీల్లో అ శాస్త్రీయంగా కొలతలు తీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. దీంతో భారీ పెనాల్టీ వల్ల రెన్యువల్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతోన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వివిధ రకాల పేర్లతో పన్నులు విధిస్తున్నారంటూ గ్రానైట్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చైనాలో తీవ్ర సంక్షోభం నెలకొంది. దీంతో 90 శాతం గ్రానైట్ ఎగుమతి ఆగి పోయిందంటూ వారు గతంలోనే వాపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో పరిశ్రమకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని యజమానులు ప్రభుత్వానికి ఇప్పటికే విజ్ఞప్తి చేసిన విషయం విధితమే.

# చేతి వృత్తు ల వారికీ రుణాలు ఇవాలి

నంద్యాల జిల్లా : తరతరాలుగా సామాజికంగా సేవలందిస్తున్న రజకులు, పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉత్పత్తి రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న గొర్రెల,మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రజక,గొర్రెల,మేకల పెంపకం దారులు చేసే పోరాటాలకు చేతి వృత్తి దారుల సమాఖ్య వెన్నదన్ను గా నిలుస్తుందని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు తెలిపారు. నంద్యాలలో వై స్వామి రెడ్డి భవన్ నందు చేతి వృత్తిదారుల సమాఖ్య ఏపీ నంద్యాల జిల్లా సమితి సమావేశం సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బి. శివ నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో వృత్తినైపుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారుల సమస్యలపై ఎన్నికల ముందు కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కల్పించడం లేదని,చేతి వృత్తిదారుల సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సహకరించకపోవడం,చేతి వృత్తుల,కుల కార్పొరేషన్ నామ మాత్రంగా గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, నేటి చంద్రబాబు ప్రభుత్వాలు చేతి వృత్తుల కుల వృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ సబ్సిడీ అందించలేకపోవడం వల్ల కేవలం వాగ్దానాలతో గద్దెనెక్కిన అనంతరం చేతి వృత్తిదారులను వివక్షతకు గురి చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చేతి వృత్తి దారులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు సన్నద్ధం కావాలని, ఇందులో భాగంగా రజక,గొర్రెల మేకల పెంపకం దారులు, రజక చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేతి వృత్తి దారుల సమాఖ్య వెన్నదన్నుగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ చేతి వృత్తి దారులు వృత్తులవారీగా సంఘాలను ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి చేతి వృత్తి దారులు చేసే పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ మాట్లాడుతూ రజక,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘాలు అభ్యత్వము వరకు సంఘాలు చేసే పూర్తి సహకారం అందజేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మార్చి 4న గొర్రెల,మేకల పెంపకం దారుల పరిష్కారం కోసం గుంటూరులో రాష్ట్ర ఫెడరేషన్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని,రజక గొర్రెల మేకల పెంపకం దారుల సంఘాల్ని బలోపేతం చేసుకునేందుకు సభ్యత్వం కార్యక్రమాన్నిచేపట్టి,సంఘాల కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్,ఏపీ గొర్ల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు డి. శ్రీనివాసులు యాదవ్, జి.వెంకటశివుడు,చిన్న కాశన్న,రజక సంఘం నాయకులు సి. నాగేంద్ర, సి పుల్లయ్య సి. రామాంజనేయులు, స్వర్ణకారుల సంఘం నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంద్యాల.

## శివ స్వాముల గ్రామోత్సవానికి తనవంతుగా 5000 రూపాయలు అందించిన : బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి.

ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి నాయకుడుగా ఓవైపు కొనసాగిస్తూ, మరోవైపు తనకున్న దానిలో కొన్ని సేవా కార్యక్రమాలకు విరాళంగా ఇస్తూ డోలా రాజారెడ్డి తన మానవతను చాటుకుంటున్నారు. ఇటీవల 41 రోజులు పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో శివమాల, అయ్యప్ప మాల, దుర్గమ్మ మాల ఇతరత్రా మాల ధారణ వేసిన దాదాపు 700 పైగా భక్తాదులకు నిత్య అన్నదానం నిర్వహించి పట్టణ ప్రజలు, భక్తాదుల హృదయాల్లో గూడు కట్టుకున్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యాలు లేకుండా అనాధలకు, పేదలకు తనదైన శైలిలో సహాయం చేస్తూ మంచి గుర్తింపు పొందుతున్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని 27వ వార్డులో శివ స్వాములకు గ్రామోత్సవానికి గాను డోలా రాజారెడ్డి తనవంతుగా 5వేల రూపాయలను స్వాములకు అందజేశారు. తదుపరి స్వాములు డోలా రాజారెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. డోలా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకున్న ఆదాయంలో కొంత భాగమైన సేవా కార్యక్రమాలకు, పేదలకు అనాధలకు నగదు లేదా వస్తు రూపేనా సహాయం అందించినప్పుడే పుణ్యంతో పాటు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మున్ముందు కూడా తన సేవా కార్యక్రమాలను విస్తరింప చేస్తానని తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరుసు నాయుడు

నంద్యాల జిల్లా బనగానపల్లె : రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి తిమ్మరుసు నాయుడు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం బనగానపల్లె మండలం ఎనకండ్ల గ్రామంలో ఉన్న మై హోమ్ సిమెంటు ఫ్యాక్టరీ నందు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరాసు నాయుడు మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనందారులు హెల్మెంట్ ధరించాలని వారు కోరారు. అదేవిధంగా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ డదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బనగానపల్లె అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు తరలివ్వండి.. ఆలయ కమిటీ.

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని పేట బసవన్న కట్ట వీధి (తేరు ప్రక్కసందు) లోనీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీ శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జేన్నే వెంకటేశు ఉపాధ్యక్షులు జేన్నే సురేష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గంగపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం, అర్చకులచే వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహిస్తామని, తదుపరి 12 గంటల సమయంలో శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు సాంప్రదాయ పద్ధతిలో అర్చక బృందం సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం, తదుపరి సాయంత్రం గ్రామోత్సవం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ,లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, రాము, గోపాల్, శ్రీనివాసులు, గిరి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత, నియంత్రణ అవసరం. టూ టౌన్ సీఐ రెడ్డప్ప

ధర్మవరర్) : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం లోరోడ్డు పై వాహనాల్లో వెళ్ళేటప్పుడు వాహనంపై నియంత్రణ,రోడ్డుకు ఇరువైపులా అప్రమత్తతతో ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నివారించేందుకు ఆస్కారం ఉంటుంది అని టూ టౌన్ సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ రెడ్డప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ లైసెన్స్ను దరఖాస్తు చేసుకోవాలన్నారు.లైసెన్స్ లేనిదే రోడ్డు పై వాహనాలు నడపకూడదని,అలా వెళితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినపుడు నేడు ఫోటోలు వీడియోలు తీసుకుంటూ ఉంటున్నారే తప్ప వారిని కాపాడే ప్రయత్నం ఎవరూ చేయటం లేదని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటన్ పేరిట అవార్డులను తీసుకొచ్చిందని, ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్రం ద్వారా రూ. 5000 రివార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్, శ్రీనివాసులు,శిరీష, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గంలో భూ సమస్యలు పరిష్కరించండి

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

తుంపర్తి రైతులకు న్యాయం చేయాలని మంత్రిని కోరిన శ్రీరామ్

గత ప్రభుత్వంలో వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్న శ్రీరామ్

వెంటనే కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్

రైతులకు న్యాయం జరిగేలా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంకి వెళ్లిన పరిటాల శ్రీరామ్ సత్య ప్రసాద్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఇందులో తుంపర్తి భూ సమస్యలను మంత్రికి వివరించారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలో గృహనిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ పొలాలకు పరిహారం అందక గత ఆరేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తుంపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90 మంది నిరుపేద కుటుంబాల నుంచి 2017 నవంబర్ 12న గృహ నిర్మాణాల కోసం 210 ఎకరాల భూమిని పోతులనాగేపల్లి రెవెన్యూ పరిధిలో సేకరించారన్నారు. ఒక ఎకరా పొలం 2 కోట్లు విలువ ఉన్న భూములకు, ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంతమంది రైతులు మాత్రం పరిహారం తీసుకోగా, మెజారిటీ శాతం రైతులు ఒప్పుకోకపోవడంతో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అడ్డుకున్న రైతులపై పోలీస్ కేసులు బనాయించిన విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేయమని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని కూడా వారు వివరించారు. అప్పటి నుంచి గత ప్రభుత్వం హయాంలో కూడా రైతులు స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సెక్రటేరియట్ చుట్టూ తిరిగిన వారికి న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాంతానికి వచ్చిన సమయంలో ఆయన వాహనశ్రేణికి ఎదురుగా వెళ్లి రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు పోలీసులు వారిని రోడ్డుపైనుంచి అన్యాయంగా లాగేసారన్నారు. అప్పట్లో బాధిత రైతులకు పూర్తిస్థాయిలో హామీ ఇచ్చామని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని భరోసా కల్పించమన్నారు. ఇది నమ్మి రైతులు అక్కడ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రస్తుతం ఆ రైతులు తమకు పూర్తిస్థాయి పరిహారం ఇస్తారని ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు ఫోన్ చేయడం జరిగిందని, తుంపర్తి గ్రామ రైతులకు న్యాయం జరిగే విధంగా.. పరిహారం ఎంత ఇవ్వాలన్నదానిపై ఆరా తీస్తామన్నారు. దీనిపై మొత్తం నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. తుంపర్తి బాధిత రైతులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీరామ్ కు హామీ ఇచ్చారు.

## డోన్ నియోజకవర్గ అధికారులతో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమావేశం

నంద్యాల జిల్లా బేతంచర్ల : బేతంచర్ల పట్టణంలోని ఆర్‌బీ గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ అధికారులతో

డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యంగా వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై చర్చించారు. నీటి కొరతకు సంబంధించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు నీరు అందించడంలో సమన్వయ లోపం పేరుతో సమర్థనలు చెప్పడాన్ని అంగీకరించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంలో, మెగా ఇంజినీరింగ్, ఎన్‌హెచ్ 340బీ, అటవీ మరియు రెవెన్యూ సిబ్బందితో ఎమ్మెల్యే వచ్చే వేసవి కాలంలో ఏటువంటి నీటి సమస్య లేకుండా ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

## సాయిబాబా మందిరంకు విరాళం అందించిన కోట్లవారిపల్లె పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్.

నంద్యాల జిల్లా డోన్ : డోన్ కోట్లవారిపల్లె లోని పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్ డోన్ పట్టణంలోని నూతన నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా మందిరంకు విరాళం రూ.115116/- సాయిబాబా

కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు కందుకూరు పార్థసారథి , కొండా సురేష్ , అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి , శ్రీరాములు .విరాళం ఇచ్చిన పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ వారు: చంద్రశేఖర్ రెడ్డి,చల్లా సుబ్బారెడ్డి,మిట్టా రవి, చెన్నయ్య , రఘు, ధర్మవరం రఘు, అనుముల సుబ్బారెడ్డి ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యొక్క భాగంగా డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు

నంద్యాల జిల్లా,డోన్ : గవర్నమెంట్ డీగ్రీ కాలేజ్ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యతను

వివరించడంతో పాటు, హెల్మెట్ వాడకం, ట్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి ప్రమాదాల ప్రధాన కారణాలు, మరియు అవి నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో టీ. క్రాంతికుమార్ మోటారు వాహనముల తనిఖీ అధికారి, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13న సాయిబాబా విగ్రహ ప్రతిష్టన

నంద్యాల జిల్లా డోన్ : డోన్ పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కన నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నూతన

శిరిడి సాయిబాబా మందిరాన్ని నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు చాటకొండ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... సాయిబాబా మందిర గుడిలో ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 11వ తారీఖున పట్టణంలోని పురవీధుల్లో సాయిబాబా విగ్రహం గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని,అలాగే 13వ తేదీన ప్రధానంగా మందిరంలో సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్టించడం మరియు ప్రతిరోజు దంపతులతో యాగాలు, యజ్ఞాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈ విగ్రహ ప్రతిష్టకు షిరిడి సాయిబాబా సేవ సమితి సభ్యులతో పాటు, తదితర ప్రముఖులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమాని సాయిబాబా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com